TGTEL/25/A4111

# మంచితనం

జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక

manchithanamjournalist.online

ఆదివారం, ఆగస్టు 09 2026, సంపుటి : 03 సంచిక : 23 - పేజీలు - 8 వెల : 5 రూ/..




## చైనా ఆగడాలకు చెక్ భారత్‌లోకి జపాన్

# ఎఫ్2 యుద్ధ విమానాలు



**న్యూ ఢిల్లీ :**ఇండో– పసిఫిక్ ప్రాంతంలో చైనా ఆధిపత్యం, విస్తరణ వాదానికి చెక్ పడనుందా అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. ఒకప్పుడు కేవలం వ్యాపారం, పరిశ్రమలు, పెట్టుబడులకే పరిమితమైన భారత్– జపాన్ మైత్రి ఇప్పుడు బలమైన రక్షణ బంధంగా ఎదుగుతోంది. ఆసియా ప్రాంతంలో మన పొరుగున్న ఉన్న చైనా దూకుడు, ఇండో పసిఫిక్ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో దిల్లీ– టోక్యో రక్షణ సహకారం మరింత వేగంగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో జపాన్ తొలిసారిగా తన అత్యంత శక్తిమంతమైన ఫ్‌2 యుద్ధ విమానాల్ని భారత్‌కు పంపి, ఇక్కడ మన సైన్యంతో కలిసి సంయుక్త సైనిక విన్యాసాల్లో పాల్గొనాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. జపాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాల్ని ఉటంకిస్తూ ఈ మేరకు అక్కడి పత్రిక 'ది అసహి షింబున్' ఓ కథనంలో వెల్లడించింది. ఈ ప్రతిపాదన అమలైతే ఇరు దేశాల బంధంలో ఇదొక సరికొత్త చరిత్ర కానుంది. ఇదే అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.వాస్తవానికి భారత్, జపాన్ రెండూ వేర్వేరు భౌగోళిక ప్రాంతాల్లో చైనాను ఎదుర్కొంటున్నాయి. భారత్‌కేమో చైనాతో సరిహద్దు వివాదం ఉంది. వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంబడి చైనా సైనిక మోహరింపులు, మౌలిక వసతుల అభివృద్ధి, టిబెట్ ప్రాంతంలో పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ కార్యకలాపాలు భారత్‌కు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇంకా దక్షిణాసియా, హిందూ మహాసముద్ర ప్రాంతాల్లో చైనా ప్రభావం పెరగడం కూడా భారత్‌కు వ్యూహాత్మక సవాలుగా మారింది.జపాన్ పరిస్థితి దీనికి భిన్నంగా ఏం లేదు. సెంకాకు దీవుల చుట్టూ చైనా కార్యకలాపాలు, జపాన్‌కు సమీప ప్రాంతాల్లో చైనా వైమానిక కదలికలు, తైవాన్ అంశం, పశ్చిమ పసిఫిక్‌లో చైనా నౌకాదళ కార్యకలాపాలు టోక్యోను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ విధంగా ఇద్దరికీ ఒకే రకమైన భద్రతా సవాళ్లు ఉండటంతో చైనాకు చెక్ పెట్టడం లేదా స్పష్టమైన హెచ్చరిక పంపేందుకే జపాన్ తన యుద్ధ విమానాల్ని భారత్‌కు పంపే ఆలోచన చేస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఫ్‌2 యుద్ధ విమానాల మోహరింపు వెనుక ఒక ముఖ్యమైన వ్యూహాత్మక ఎత్తుగడ కూడా ఉందని కూడా ఆ పత్రిక కథనం పేర్కొంది. ఈ భద్రతా సవాళ్లే ఇరు దేశాల్ని మరింత దగ్గర చేస్తున్నట్లు తెలుస్తోంది.

## సాగునీటి ప్రాజెక్టులకు

# రూ.5 వేల కోట్ల నిధులు



**హైదరాబాద్, ఆగస్టు 8 :** సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. (శనివారం) సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తా మని పేర్కొన్నారు. 2.40 లక్షల ఎకరా ల ఆయకట్టు స్థిరీకరణే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవా గుతో 15 వేల ఎకరాల చివరి ఆయ కట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

## ఆటో కార్మికుల కుటుంబాలకు

# రామన్న భరోసా



**హైదరాబాద్,** ఆటో కార్మికులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. రోజంతా ఆటో నడుపుతూ కుటుంబాలను పోషించే వేలాది మంది ఆటో కార్మికులకు ప్రమాదం జరిగితే వారి కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్న పరిస్థితిని గుర్తించి, సిరిసిల్ల జిల్లాలోని ఆటో కార్మికులందరికీ తన సొంత ఖర్చుతో ప్రమాద బీమా చేయించారు.బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు బొమ్మనవేని రాజు సుమారు నాలుగు నెలల క్రితం జరిగిన ఆటో ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తిని కోల్పోయిన ఆ కుటుంబానికి తీవ్ర విషాదం నెలకొంది.కానీ రామన్న ముందుగానే చేయించిన ప్రమాద బీమా కారణంగా రాజు కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం అందింది. రాజు కుటుంబం రోడ్డున పడకుండా రామన్న ముందుచూపు అండగా నిలిచింది.ఈ సందర్భంగా ఆటో కార్మికులు రామన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ కోసం సొంత ఖర్చుతో ప్రమాద బీమా చేయించి, ప్రమాదం జరిగిన కుటుంబా నికి అండగా నిలిచిన కేటీఆర్ మానవత్వాన్ని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు బొల్లి రామ్మోహన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి–శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మణరావు, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచులు కొండ రమేష్, అందె సుభాష్, ఎలగందుల నరసింహులు తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి ఆర్థికసాయం చేయాలని నిర్ణయం



**హైదరాబాద్:**మాజీ సీఎం కేసీఆర్ ఆదివారం వరంగల్ జిల్లా నర్సంపేటకు వెళ్లనున్నారు. దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామం నల్లబెల్లికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించనున్నారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వనున్నారు. పెద్ది సుదర్శన్ కుటుంబానికి రూ. 2.25 కోట్ల ఆర్థికసాయం : పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలవాలని నిర్ణయం తీసుకుంది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆయన కుటుంబానికి పార్టీ తరఫున రూ. 2.25 కోట్ల ఆర్థిక సాయం చేయనున్నారు. ఈ మేరకు పార్టీ సీనియర్లు, వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించి కేసీఆర్ ఈ మేరకు నిర్ణయించారు. సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో రూ.కోటి చొప్పున, ఆ యన తల్లి అమృతమ్మ బాగోగుల కోసం మ రో రూ. 25 లక్షలు, మొత్తంగా రూ. 2.25 కోట్లు ఇవ్వాలని, ఈ మొత్తాన్ని బ్యాంకులో జమ చేయాలని నిర్ణయించారు.

## హైదరాబాద్ అంటే కేవలం


# హైటెక్ సిటీ మాత్రమే కాదు..!



**హైదరాబాద్ :**తెలంగాణ రాబడిలో సింహభాగం అందిస్తున్న హైదరాబాద్ నగరం అభివృద్ధి విషయంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ జి. కిషన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాదాయంలో ఏకంగా 70 శాతం సమకూరుస్తున్న నగరానికి, అందులో 5 శాతం నిధులు కూడా ఖర్చు చేయడం లేదని ఆయన ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై, గత బీఆర్ఎస్ పాలనపై ఘాటు విమర్శలు చేశారు.పాత నగర ప్రాంతాలను పట్టించుకోరా?.. కిషన్ రెడ్డి ప్రశ్నాస్త్రాలుహైదరాబాద్ అభివృద్ధి పేరుతో కేవలం ఐటీ కారిడార్లకే ప్రాధాన్యం ఇస్తూ మిగిలిన ప్రాంతాలను విస్మరిస్తున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు..ఐటీ హబ్‌పైనే ప్రేమ: గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ కూడా హైటెక్ సిటీ, కొండాపూర్, మాదాపూర్ వంటి ఐటీ ప్రాంతాల అభివృద్ధిపైనే శ్రద్ధ చూపుతున్నాయని విమర్శించారు.అసలైన హైదరాబాద్ నిర్లక్ష్యం: అసలైన పాత హైదరాబాద్ నియోజకవర్గాలైన సనత్‌నగర్, సికింద్రాబాద్, ముషీరాబాద్, అంబర్‌పేట్, ఖైరతాబాద్ వంటి ప్రాంతాలను పాలకులు పూర్తిగా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.జీహెచ్ఎంసీ జీతాలకు తిప్పలు: నగర మౌలిక వసతులను పర్యవేక్షించాల్సిన జీహెచ్ఎంసీ జలమండలి ) తీవ్ర ఆర్థిక లోటులో కూరుకుపోయాయని, చివరకు ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని స్థితికి చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి!పురపాలక శాఖ బాధ్యతలను కూడా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఒక విజ్ఞప్తి చేశారు..హైదరాబాద్ సంపాదిస్తున్న రాబడిని అంతా ఇక్కడే కాకుండా వేరే చోట్లకు తరలిస్తున్నారు. అందుకే హైదరాబాద్ నగరం ద్వారా వచ్చే మొత్తం రాబడిలో కనీసం 50 శాతం నిధులను ఇక్కడి మౌలిక వసతులు, పాత నగర ప్రాంతాల అభివృద్ధికి పునఃకేటాయించాలి.. --- జి. కిషన్ రెడ్డి (కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ)నగరంలో వర్షాలు పడినప్పుడు మురుగునీటి వ్యవస్థ, రోడ్ల దుస్థితి దారుణంగా మారుతోందని, వెంటనే ప్రభుత్వం బడ్జెట్‌లో నగరానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ప్రజలను ఇబ్బంది

# పెడితే ఊరుకోం



**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష వైఎస్సార్సీపీ శ్రేణులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. పార్టీ యూనిట్ ఇన్‌చార్జ్‌ల శిక్షణా కార్యక్రమంలో శని వారం (ఆగస్టు 8, 2026) పాల్గొన్న ఆయన, ఇటీవల డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాలపై వైఎస్సా ర్సీపీ చేస్తున్న నిరసనలపై ఘాటుగా స్పందిం చారు.ప్రజాస్వామ్యంలో శాంతియు తంగా నిరసనలు తెలిపే హక్కు ఎవరికైనా ఉంటుందని, కానీ రాజకీయ లబ్ధి కోసం బస్టాండ్‌లు, రహదారుల వెంట ధర్నాలు చేస్తూ సాధారణ ప్రజలను ఇబ్బంది పెడితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.ఆ నిరసనల్లో ఒక్క డీఎస్సీ అభ్యర్థి అయినా ఉన్నారా?ఉపాధ్యాయ నియామకాలపై వైఎస్సార్సీపీ ఆడుతున్న నాటకా లకు డీఎస్సీ అభ్యర్థులకు ఏమాత్రం సంబంధం లేదని సీఎం ఎద్దేవా చేశారు.రాజకీయ కుట్రలు: వైఎస్సార్సీపీ చేపడుతున్న ధర్నాల్లో ఒక్క నిజమైన డీఎస్సీ అభ్యర్థి కూడా లేరని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఈ డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు.టీచర్ల ఆత్మగౌరవ ర్యాలీ: కష్టపడి ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యా యులు తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి కర్నూలులో స్వచ్ఛందంగా భారీ ర్యాలీ నిర్వహించారని గుర్తుచేశారు. కార్యకర్తలకు దిశానిర్దేశం: పార్టీ సిద్ధాంతాలను అర్థం చేసుకుంటూ, ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



# ప్రభుత్వం సమగ్ర సాగునీటి ప్రణాళికను
## ప్రకటించాలి మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం :** ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సాగునీటి లభ్యత, వినియోగం, నీటి విడుదలపై రైతులకు ప్రభుత్వం స్పష్టమైన అవగాహన కల్పించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎల్‌నినో నేపథ్యంలో పంటల సాగుకు అవసరమైన నీటి లభ్యతపై స్పష్టత ఇవ్వడంతో పాటు, రైతులు ముందస్తుగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకునేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ను ప్రకటించాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, వర్షపాతంలో హెచ్చుతగ్గుల నేపథ్యంలో అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. సాగర్, గోదావరి, మున్నేరు, వైరా, పాలేరు, కిన్నెంసాని తదితర జల వనరుల్లో నీటి లభ్యతను ఎప్పటికప్పుడు అంచనా వేసి, ఆయకట్టు రైతులకు ముందస్తుగా సమాచారం అందించాలని కోరారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల్లో ప్రస్తుతం ఎంత మేరకు నీటి నిల్వలు ఉన్నాయి, ఎప్పుడు నీటిని విడుదల చేస్తారు, ఏ ప్రాంతాలకు ఎంత మేరకు నీరు అందుబాటులో ఉంటుంది అనే వివరాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షించి అధికారికంగా ప్రకటించాలని కోరారు. నీటి విడుదలకు సంబంధించి ముందస్తు షెడ్యూల్‌ను ప్రకటిస్తే రైతులు పంటల ఎంపిక, సాగు సమయం, నీటి వినియోగంపై సరైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు.

# ఆటో కార్మికుల కుటుంబాలకు రామన్న భరోసా ఆపద రాకముందే
## బీమా కవచం ప్రమాదం తర్వాత రూ.5 లక్షల అండ



**సిరిసిల్లజిల్లా:** ఆటో కార్మికులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండగా నిలిచారు. రోజంతా ఆటో నడుపుతూ కుటుంబాలను పోషించే వేలాది మంది ఆటో కార్మికులకు ప్రమాదం జరిగితే వారి కుటుంబాలు ఆర్థికంగా చితి కిపోతున్న పరిస్థితిని గుర్తించి, సిరిసిల్ల జిల్లా లోని ఆటో కార్మికులందరికీ తన సొంత ఖర్చు తో ప్రమాద బీమా చేయించారు. బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు బొమ్మన వేని రాజు సుమారు నాలుగు నెలల క్రితం జరిగిన ఆటో ప్రమాదంలో ప్రాణాలు కోల్పో యారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తిని కోల్పో యిన ఆ కుటుంబానికి తీవ్ర విషాదం నెలకొంది. కానీ రామన్న ముందుగానే చేయి ంచిన ప్రమాద బీమా కారణంగా ఈరోజు రాజు కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరి హారం అందింది. రాజు కుటుంబం రోడ్డున పడకుండా రామన్న ముందుచూపు అండగా నిలిచింది. ఈ సందర్భంగా ఆటో కార్మికులు రామన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ కోసం సొంత ఖర్చుతో ప్రమాద బీమా చేయించి, ప్రమాదం జరిగిన కుటుంబానికి అండగా నిలిచిన కేటీఆర్ మానవత్వాన్ని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరవా ధ్యక్షులు బొల్లి రామ్మోహన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, బొప్పా పూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి-శ్రీనివాస్ రెడ్డి. మాజీ జెడ్పీటీసీ లక్ష్మణరావు, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచులు కొండ రమేష్, అందె సుభాష్, ఎలగందుల నరసింహులు తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# రేపు నర్సంపేటకు కేసీఆర్ పెద్ది
## సుదర్శన్ రెడ్డి కుటుంబానికి పరామర్శ



**నల్లబెల్లి:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రేపు నర్సంపేటకు రానున్నారు. స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించనున్నారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ, పార్టీ కోసం కృషి చేస్తూ, తన ముఖ్య అనుచరుడుగా కొనసాగిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణంతో కేసీఆర్ విషాదంలో మునిగిపోయారు. ఈ క్రమంలో తన ఆప్తుని కుటుంబ సభ్యులను పరామర్శించడానికి ఆయన నర్సంపేట రానున్నారు. ఈ మేరకు, రేపు 9 ఆగస్టు ఆదివారం నాడు నర్సంపేట నియోజకవర్గంలోని పెద్ది స్వగ్రామమైన నల్లబెల్లికి బయలుదేరి వెళ్ళనున్నారు. ఈ సందర్భంగా, ఇంటి పెద్దను కోల్పోయి శోక తప్త హృదయులై వున్న పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి కష్ట కాలంలో ఉన్న వారికి భరోసా ఇవ్వనున్నారు. ఇదే సందర్భంలో, నర్సంపేట నియోజకవర్గం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, పెద్ది అభిమానులకు అధినేత కేసీఆర్ గుండె ధైర్యం ఇవ్వనున్నారు. కాగా, పెద్ది కుటుంబాన్ని ఆదుకునేందుకు తన విశాల హృదయాన్ని చాటుకున్న కేసీఆర్ గారు, ఇప్పటికే 2 కోట్ల 25 లక్షల రూపాయలను ఆర్థిక సహాయం ప్రకటించారు.

# సీఎం రేవంత్ రెడ్డి రాకతో రాష్ట్రానికి
## అరిష్టం పట్టుకుంది నోముల భగత్ ఫైర్




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకతోనే రాష్ట్రానికి అరిష్టం పట్టుకుందని బీఆర్ఎస్ నేత నోముల భగత్ కుమార్ విమర్శించారు. గత శాసన సభ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రజలకు అలవిగాని హామీలను ఇచ్చి దేవుళ్ళపై ఒట్టేసి ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని.. అందుకే రాష్ట్రంలో అనావృష్టి పరి స్థితి నెలకొందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాశీ వెళ్లి గంగా నదిలో పుణ్య స్నానం చేసి రాష్ట్ర ప్రజలకు, రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నోముల భగత్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయానికి 24 గంటల కరెంటు అందిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 12 గంటలు కూడా సక్రమంగా రైతులకు కరెంటు సరఫరా చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో గోదావరి జలాలు పుష్కలంగా ఉన్నప్పటికీ కాళేశ్వరం పంపులను ఆన్ చేయకుండా రాజకీయ కక్ష సాధింపుకు పాల్పడుతూ రైతులను బలి చేస్తున్నాడని మండిపడ్డారు.

మిగులు జలాల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోదావరి జలాలను ఆంధ్రకు అప్పనంగా అందజేస్తున్నాడని అన్నారు. కాళేశ్వరం పంపులను ఆన్ చేసి గోదావరి జలాలను ఎత్తిపోస్తే తెలంగాణలో సగభాగం సస్యశ్యామలవుతుందని అన్నారు. గోదావరిలో నీళ్లు ఉన్న ముఖ్యమంత్రి కరెంట్ ఇవ్వకపోవడం వల్లనే రాష్ట్రంలో రైతులు దుర్భిక్ష పరిస్థితి ఎదుర్కొంటున్నారని అన్నారు.


# బీఆర్ఎస్ పార్టీ మారి తప్పు చేసానేమో
## ఎమ్మెల్యే దానం నాగేందర్ పశ్చాత్తాపం



**ఖైరతాబద్:** బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన పలువురు ఎమ్మెల్యేలు తప్పు చేశామోనని ప్రశ్చాత్తాప డుతున్నారు. ఎన్నో ఆశలు పెట్టుకొని కాంగ్రెస్ పార్టీలో చేరితే తమను పట్టించుకునే నాథుడే లేడని వాపోతున్నారు. సీఎం రేవంత్ పాలన పై బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.

రేవంత్ రెడ్డి తనని తాను కాపాడుకొని పార్టీని గాలికి వదిలేశారంటూ ఖైరతాబద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్, కేటీఆర్‌లపై ప్రశంసల వర్షం కురిపిస్తూ రేవంత్ తీరుపై చురకలంటించారు. తన నియోజకవర్గంలో అభివృద్ధి జరగట్లేదని, కనీసం రూ. 10 కోట్ల నిధులు కూడా తెచ్చుకోలేకపోయానని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. జిల్లాలో ఎమ్మెల్యేల పరిస్థితి మరింత దారుణంగా ఉందని, నిధులు ఇవ్వట్లేదంటూ వ్యాఖ్యానించారు. మీనాక్షి రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు తెలంగాణ నేతలే కారణమని మరో బాంబు పేల్చాడు. తన ఇంట్లో వైఎస్సార్, కేసీఆర్ ఫోటోలు ఉంటాయని, కేసీఆర్ ఒక సునామీ అంటూ ప్రశంసలు కురిపించారు. ఒకప్పుడు బీఆర్ఎస్ చచ్చిపోయిందన్న నోటితోనే బీఆర్ఎస్‌ను పొగడటం, కాంగ్రెస్ మళ్లీ గెలవడం కష్టమనే భావనలో దానం ఉన్నట్లు తెలుస్తోంది. గులాబీ గూటికి తిరిగి చేరడానికి తహతహలాడుతున్నట్లు సమాచారం. దానం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన మరో జంపింగ్ ఎమ్మెల్యే పోచారం కూడా అంతర్మథనంలో ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తిరిగి గులాబీ గూటికి చేరుకోగా అదే బాటలో మరికొందరు ఉన్నట్లు తెలుస్తున్నది.

# శ్రీశైలం ప్రాజెక్ట్ కొనసాగుతున్న వరద



**శ్రీశైలం:** ఎగువన కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం ప్రాజెక్ట్‌కువరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల నుంచి శ్రీశైలానికి 2,32,308 క్యూసెక్కుల వరద ప్రవహిస్తోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 876.20 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 169.46 టీఎంసీలకు చేరింది.

ఈ క్రమంలో అధికారులు కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుదుత్పత్తి చేసి 66,460 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,133 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 8 వేల క్యూసెక్కులు, హంద్రీనీవా ఎత్తిపోతల పథకానికి 875 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కాగా, కృష్ణా నదిలో వరద ప్రవాహం పరవళ్లు తొక్కుతున్నా రేవంత్ సర్కార్ కపట నీతితో అన్నదాత కంటనీరు పెట్టుకోవాల్సిన దుర్గతి పడుతున్నది. జూరాల, శ్రీశైలం జలాశయాలు నిండుకుం డల్లా తొణికిసలాడుతున్నా ఏపీకి దోచి పెట్టేందుకే తెలంగాణ రైతుల ఆశలను కాంగ్రెస్ నీరుగారుస్తున్నది. ఒకవైపు కృష్ణా, భీమా నదులు పొంగిపొర్లుతూ శ్రీశైలం వైపు పరుగులు తీస్తుంటే రాష్ట్ర సర్కార్ పాలమూరు ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులకు నీటిని ఎత్తిపోయ కుండా దోబూచులాడుతున్నది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి నాలుగు మోటర్లు సిద్ధంగా ఉన్నాయి. కల్వ కుర్తి ఎత్తిపోతల పథకంలో మరో నాలుగు మోటర్లతో కూడా నీటిని ఎత్తిపోయొచ్చు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రెండు ప్రాజెక్టులకు నీటిని వదలకుండా కృష్ణా జలాలను వృథాగా దిగువకు వదిలి పెడుతున్నది.

# ఉద్యోగాలు ఇవ్వడం మీకు చేతకాదు కనీసం నిరుద్యోగులను
## గౌరవించడం నేర్చుకోండి హరీశ్ రావు




**హైదరాబాదు:** విద్యార్థులు, నిరుద్యోగులు అంటే మీ ప్రభు త్వానికి ఎందుకు ఇంత కక్ష రేవంత్ రెడ్డిఅని మాజీ మంత్రి హరీశ్ రావు సూటిగా ప్రశ్నించారు. హైడ్రాలో150 డ్రైవర్ ఉద్యోగాల ప్రకటనకు సరూర్ నగర్ స్టేడియానికి నిరు ద్యోగులు పోటెత్తారు. దీంతో నిరుద్యోగుల పట్ల అధికారులు దురుసుగా ప్రవర్తించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకున్నారు. ఉద్యోగాలు ఇసామని హామీలు గుప్పించారు. ఇప్పుడు అదే నిరుద్యో గులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదకు వస్తే వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా అని నిలదీశారు. హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలా ది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలివచ్చారు. ఇది నిరుద్యోగుల తప్పా లేక ఉద్యోగాలు కల్పిం చడంలో విఫలమైన మీ ప్రభుత్వం తప్పా ఇంజినీరింగ్ చదివిన విద్యార్థులను ముఖ్య మంత్రి స్థాయి లో "క్రిమినల్ వేస్ట్" అని అవ మానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరు ద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే "యథా రాజా.. తథా అధికారులు" అన్న సామెత గుర్తుకొస్తోందన్నారు.

**ఆ హామీ ఏమైంది**

అధికారుల నోటివెంట ఇలాంటి మాటలు రావడం మరింత బాధాకరం. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడా ల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్టు అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. 32 నెలలు దాటింది, ఆ హామీ ఏమైంది? రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా అని ప్రశ్నించారు. నీ రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్, నీ జాబ్ క్యాలెండర్ బోగస్, నిరుద్యోగులకు నువ్వు ఇచ్చిన హామీలు బోగస్ అని మండిపడ్డారు. మీ పాలనలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతలో నిరాశ పెరుగుతోంది. నోటిఫికేషన్లు సక్రమంగా రాకపోవడంతో పీజీ, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్య చదివిన యువత కూడా చిన్నచిన్న పోస్టుల కోసం పోటీ పడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఉద్యోగాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం లేదు. భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి ఏకంగా విద్యార్థులపైనే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడు.

**గౌరవించడం నేర్చుకోండి..**

నిరుద్యోగులు మీపై జాలి అడగడం లేదు. మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుగుతున్నారు. ఉద్యోగం అడగడం నేరం కాదు. ప్రశ్నించడం నేరం కాదు. ప్రభుత్వాన్ని నిలదీయడం నేరం కాదు. ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వం కనీసం ఉద్యోగం కోసం వచ్చిన నిరుద్యోగులను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులపై అనుచితంగా, అసభ్యంగా మాట్లాడిన అధికారులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. వారిని అవమానించినందుకు విద్యార్థి, నిరుద్యోగలోకానికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలనిచేశారు.

# ఎక్కువ మాట్లాడే కొడుకులను ఐడెంటిపై చేస్తా
## నిరుద్యోగుల పట్ల అధికారుల దురుసు ప్రవర్తన



**సరూర్‌నగర్:** నిరుద్యోగులు అంతే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇటు అధికారులకు అలుసుగా మారింది. కనీ స మర్యాద పాటించకుండా వారిపట్ల ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. నిరుద్యోగుల పట్ల అధికారులుదురుసుగా ప్రవర్తించారు. ఎక్కువ మాట్లాడే కొడుకులను ఐడెంటిపై చేస్తామని బెదిరింపులకు పాల్ప డ్డారు. టోకెన్లు ఉన్నవాళ్లు ఉండండి, లేని వాళ్లు బయటికి వెళ్లిపోండి అంటూ అహంకారపూరితంగా మాట్లాడారు. వివరాల్లోకి వెళ్తే.. హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు. డీఆర్ఎఫ్ అసిస్టెంట్లు 100, హెవీ వెహికల్ డ్రైవర్లు 50 పోస్టుల కోసం సరూర్‌నగర్ స్టేడియంలో ఆగస్టు 8, 9 తేదీల్లో ఉదయం 5 గంటలకు ఈవెంట్స్ ఉంటాయని హైడ్రా ప్రకటించింది. దీంతో ఉద్యోగాల కోసం నిరుద్యోగులు పోటెత్తారు. సరైన చర్యలు చేపట్టని అధికారులు ఇంత మంది వస్తే ఈవెంట్స్ ఎలా నిర్వహిస్తారు అని అసహనం వ్యక్తం చేశారు.

# కన్న తండ్రి కాదు క్రూర మృగం
## కూతురిపై లైంగిక దాడి



**సనత్‌నగర్:** కన్న తండ్రి క్రూర మృగంలా మారాడు. కంటికి రెప్పలా కాపాడాల్సిన వాడే పశువులా మారిపోయాడు. కన్న కూతురిపై లైంగిక దాడి కి పాల్పడ్డాడు. ఈ అమానీవయ ఘటన సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితుడు(45) తన భార్య ముగ్గురు కూతుళ్లతో కలిసి సనత్ నగర్‌లో హౌస్‌కీపింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మద్యానికి బానిసై తరచూ భార్యా బిడ్డలతో గొడవలు పెట్టుకునేవాడని సమాచారం. కాగా, మద్యం మత్తులో విచక్షణ కోల్పోయి తన రెండో కూతురిపై కన్నేసి, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. కుటుంబం పరువు పోతుందని విషయం బయటకు రాకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్త పడ్డారు. కానీ తండ్రి అరాచకాలు ఆగకపోవడంతో, ఓపిక నశించిన బాలిక సనత్‌నగర్ పోలీసులను ఆశ్రయించింది. దీంతో బాలిక తండ్రిపై పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు.

# రోగి తరలిస్తూ నడిరోడ్డుపై
## ఆగిపోయిన 108 అంబులెన్స్




**సిరిసిల్ల జిల్లా:** ఆపదలో ఆదుకుని ప్రాణాలు నిలిపే వాహనా నికే ఆపద ఎదురైంది. 108 అంబులెన్స్ రోడ్డుపైనే ఆగిపోవడంతో రోగి తీవ్రంగా ఇబ్బందిపడింది. వివరాల్లోకి వెళ్తే.. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లక్ష్మీపూర్ తండాలో ఇంట్లో జారిప డి భూక్య జెమిలి(85) అనే వృద్ధురాలి కాలికి గాయమైంది. వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ ఫోన్ చేశారు. జెమిలిని అంబులెన్స్ వాహనంలో దవాఖానకు తరలిస్తుండగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రోడ్డుపై ఒక్కసారిగా ఆగిపోయింది. మరో 108 వాహనం వచ్చే వరకువృద్ధురాలు ఇబ్బంది పడుతూ అదే వాహనంలో ఉండిపోయింది. ప్రాణ నష్టం జరకగపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

# ఏపీలో వైసీపీకి వ్యతిరేకంగా మెగా
## డీఎస్సీ ఉపాధ్యాయుల నిరసన ర్యాలీ



**అమరావతి :** ఉపాధ్యాయుల నియామకంలో అవకతవకలు జరిగాయని వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తుంటే, వైసీపీకి వ్యతిరేకంగా మెగా డీఎస్సీ 2025 ఉపాధ్యాయులు శనివారం ర్యాలీ ( నిర్వహించి నిరసన తెలిపారు. కడప, అనంతపురం జిల్లాలకు చెందిన వందలాది మంది ఉపాధ్యాయులు కర్నూలు కొండారెడ్డి బురుజు నుంచి జడ్పీ కార్యాలయం వరకు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వం వాస్తవాలు వివరించినా వైసీపీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఉపాధ్యాయులు ఆరోపించారు. ఎంతో కష్టపడి 2025 మెగా డీఎస్సీలో ఉద్యోగం సాధిస్తే వైసీపీ కుట్రపూరితంగా వ్యవహరిస్తూ డీఎస్సీపై తప్పుడు ప్రచారం చేస్తు ఆందోళనలు చేపట్టడం విచారకరమని అన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకంతో 16 వేలకు పైగా డీఎస్సీ ఉద్యోగాలు ఇచ్చిందని పేర్కొన్నారు. ఇది మా కష్టం.. మా ప్రతిభ అవమానిస్తే ఊరుకోం అంటూ బ్యానర్లు,ప్లకార్డులతో నిరసన తెలిపారు. హారిజాంటల్ రిజర్వేషన్‌ను అర్థం చేసుకోవాలని కోరారు.

# నోళ్లు అదుపుతప్పితే ఇళ్లకు వచ్చి కొడుతాం
## వైసీపీ నేతలకు బోండా ఉమ వార్నింగ్

విమర్శలు హుందాగా చేయాలని, హద్దు మీరి నోరు పారేసుకుంటే ఇళ్లకు వచ్చి కొడతామని వైసీపీ నేత పేర్ని నానికి, ఆ పార్టీ నాయకులకు టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమ వార్నింగ్ ఇచ్చారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాలపై వైసీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. నిరసనల పేరుతో రోడ్లపైకి వచ్చి ఇష్టం వచ్చినట్లు బూతులు తిడితే చూస్తూ ఊరుకునేది లేదని, డీఎస్సీపై చర్చకు సిద్ధమని సవాల్ చేస్తే ఎందుకు ముందుకు రాలేదని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరంగా మాట్లాడితే సహించేది లేదని బొండా ఉమ స్పష్టంచేశారు. 'మీరు రప్పా.. రప్పా.. అంటే చూస్తూ ఊరుకోవాలా.. అని ప్రశ్నించారు. తాము కనుక రౌడీయిజం చేస్తే మీరు రోడ్లపై తిరగలేరని అన్నారు. 'నా టికెట్ గురించి మాట్లాడటానికి మీరెవరు అని నిలదీశారు. తమ అధినేత చంద్రబాబు అనుకుంటే టికెట్ ఇస్తారని చెప్పారు. అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో తన నియోజకవర్గం.



టాప్-8 లో ఉందని తెలి ఆయన, ఇకపై హద్దు మీరి ప్రవర్తిస్తే ఎక్కడికైనా వచ్చి సంగతి తేలుస్తామని హెచ్చరించారు.

# దారుణం కాలేజీలో ఫీజు కట్టలేదని
## అవమానించడంతో విద్యార్థి ఆత్మహత్య



**అమరావతి :** ఏపీలో విషాదం చోటు చేసుకుంది. కాకినాడ శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో ఫీజు కట్టలేదని అవమానించడంతో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న అరవింద్(15)ను ఫీజు కట్టలేదని క్లాస్ రూమ్‌లో అందరి ముందు కాలేజీ సిబ్బంది నిలదీసి ఇంటికి పంపించారు.అది చూసి కొందరు నవ్వుకోవడంతో, అవమానాన్ని భరించలేక అరవింద్ శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. సిబ్బంది వేధింపుల వల్లే అరవింద్ చనిపోయాడని తల్లిదండ్రులు, బంధువులు కాలేజీపై దాడి చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వైసీపీ ఎమ్మెల్సీ అరెస్ట్
## జమ్మలమడుగులో తీవ్ర ఉద్రిక్తత



**కడపజిల్లా:** డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగా యని ఆరోపిస్తూ వైసీపీ చేపట్టిన నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కడప జిల్లా జమ్మలమడుగులో వైసీపీ చేపట్టిన నిరసన దీక్షలు మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పట్టణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనుమతి లేదంటూ పోలీసులు నోటీసులు జారీ చేసినప్పటికీ వైసీపీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి దీక్షా శిబిరానికి చేరుకోవడంతో పోలీసులు ఆయనను అడ్డుకున్నారు.ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, ఆయన భార్య ఇందిరమ్మతో పాటు అక్కడికి చేరుకున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరందరినీ అక్కడి నుంచి తరలించారు.

ఈ సమయంలో పోలీసులకు, వైకాపా శ్రేణులకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరగడంతో వాతావరణం మరింత వేడెక్కింది. మోహ రించారు.

# నా తండ్రి హత్య కేసులో అవకతవకలు
## జరిగాయివైఎస్ సునీత

**పులివెందుల:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి 75వ జయంతి సందర్భంగా పులివెందులలో ఆయన సమాధి వద్ద కుమార్తె వైఎస్ సునీతారెడ్డి, కుటుంబసభ్యులు నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన సునీతా రెడ్డి.. వివేకా హత్య కేసు విచారణ, ఇటీవలి తీర్పులు సరిగా లేవని ఆరోపిస్తూ మరోసారి సంచలన వ్యాఖ్యలుచేశారు. విచారణ సరిగా జరగకపోవడంవల్లే తాము పదేపదే కోర్టు మెట్లు ఎక్కాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.వివేకా హత్య జరిగిందనే విషయం అందరికంటే ముందు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే తెలుసని సునీత ఈ సందర్భంగా స్పష్టంచేశారు. విచారణలో ఎన్ని లోపాలు ఉన్న ప్పటికీ, ఏదో ఒకరోజు



కచ్చితంగా న్యాయం జరుగుతుందనే గట్టి నమ్మకంతోనే తాను ఈ పోరాటాన్ని కొనసాగిస్తున్నానని అన్నారు. న్యాయమే గెలుస్తుందని, న్యాయవ్యవస్థ మీద తనకు నమ్మకం ఉందని చెప్పారు.

# గుర్రపు పందేలకు అలవాటు పడి బ్యాంకుకే కన్నం
## నిందితుడి అరెస్ట్ భారీగా నగదు స్వాధీనం



జల్సాలు, గుర్రపు పందేలాకు అలవాటు పడిన ఓ వ్యక్తి బ్యాంకుకే కన్నం వేసి కటకటాల పాలయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని మడకశిం కెనరా బ్యాంకులో సుందరేష్ ఆచారి అప్రైజర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విలాసాలకు అలవాటు పడిన అతను తప్పుడు మార్గాన్ని ఎంచుకున్నాడు. సుందరేష్ 872 గ్రాముల నకిలీ బంగారాన్ని కుదువ పెట్టి రూ. 70.66 లక్షలు మోసం చేసినట్లు జులై 24న బ్యాంకు అధికారుల తనిఖీల్లో వెల్లడైంది. బ్యాంకు అధికారులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నిందితుడని వైబీహళ్లి క్రాస్ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకున్నారు. సుందరేష్‌ను విచారించగా..బ్యాంకుకు వచ్చే ఖాతాదారులతో పరిచయం పెంచుకొని మాయ మాటమాటలతో వారి ఖాతాల్లో నకిలీ బంగారు రుణాల ఖాతాలు సృష్టించాడు. వచ్చిన సొమ్ముతో బెంగళూరు వెళ్లి జల్సాలకు పాల్పడే వాడు. నిందితుడి నుంచి రూ. 30.20 లక్షలు స్వాధీనం చేసుకున్నామని ఈ నేరంలో ఇతరుల పాత్రపై దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న ఆపరేషన్ గజ

**విజయనగరం:** జిల్లాలో ఏనుగుల గుంపు సంచారంతో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు అటవీశాఖ 'ఆపరేషన్ గజ'ను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా శిక్షణ పొందిన కుంకీ ఏనుగులను రంగంలోకి దించింది. బొబ్బిలి మండలం రాముడువలస పొలిమేరలో తిష్ట వేసిన గజరాజుల గుంపును కట్టడి చేసేందుకు అభిమన్యు, జయంతి అనే కుంకీ ఏనుగులను అధికారులు అక్కడికి తరలించారుఇప్పటికే అటవీ ఏనుగులను కట్టడి చేసేలా ప్రత్యేక శిక్షణ పొందిన ఈ గజరాజులను అటవీ ఏనుగుల గుంపుతో మమేకం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అభిమన్యు, జయంతి కుంకీ ఏనుగులను అటవీ ఏనుగుల గుంపునకు దగ్గరగా తీసుకెళ్లి వాటి ప్రవర్తనను పరిశీలిస్తున్నారు. కుంకీలకు స్థానిక గజరాజులు అలవాటు పడేలా చర్యలు



తీసుకుంటున్నారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అటవీశాఖ సిబ్బంది ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఒక్కసారిగా గుంపును తరిమివేయడం కాకుండా వాటి కదలికలను నిశితంగా పరిశీలిస్తూ, కుంకీ ఏనుగుల సహాయంతో వాటిని నియంత్రించే దిశగా అధికారులు ముందుకు సాగుతున్నారు.ఏనుగుల గుంపు పంట పొలాల్లోకి ప్రవేశించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాత్రి వేళల్లో వాటి సంచారంతో గ్రామీణ ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొంటు న్నాయి. ఈ నేపథ్యంలో కుంకీ ఏనుగులను రంగంలోకి దించడం ద్వారా గజరాజుల కదలికలను నియంత్రించవచ్చని అధికారులు భావించారు.

ఈ మేరకు అటవీ ఏనుగుల గుంపుతో కుంకీలు మమేకం అయ్యేలా చర్య లు తీసుకుంటున్నామని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని డీఎఫ్ఓ ప్రసన్న తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏనుగులను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని సూచించారు.

# కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలనే బలితీసుకుంటున్నారు
## జగన్‌పై మంత్రి సవిత ఫైర్

**అమరావతి:** రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నామని మంత్రి సవిత అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో, సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం, నారా లోకేశ్ కష్టంతో రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలిపారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. గతంలో 151 సీట్లతో అధికారంలో ఉండి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైసీపీ ఒక 'గొడ్డలి పార్టీ', 'క్రిమినల్ పార్టీ' అంటూ వ్యాఖ్యానించారు.



**గొడ్డలి పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి..**

కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలను, నేతలనే బలితీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య నుంచి సుధాకర్, అమర్‌నాథ్ గౌడ్, దళిత బిడ్డ డోర్ డెలివరీ ఘటనలే గత ప్రభుత్వ అరాచకాలకు నిదర్శనమన్నారు. దేవరపల్లిలో మునేశ్వర రావు, పలాసలో దానయ్య యాదవ్, పెంటపాడులో సింగయ్య, కడపలో దస్తగిరి, మాచర్లలో చెన్నారెడ్డి, ఇబ్రహీంపట్నంలో భార్గవ్ బాధితులుగా మారారని చెప్పుకొచ్చారు. పలాసాలో చనిపోయిన నిరుపేద కూలి దానయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించని జగన్, హత్య చేసిన వారిని వెళ్లి పరామర్శించడం దారుణమని మండిపడ్డారు. 44 ఏళ్ల నిరుపేద బీసీ బాధితుడు దానయ్య యాదవ్ చనిపోతే 'వయసైపోయింది' అని జగన్మోహన్ రెడ్డి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు.పదవులు అనుభవించడానికి అవినాశ్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, జోగి రమేష్, అంబటి రాంబాబులకు వయసు అడ్డురాలేదా అని మంత్రి ప్రశ్నించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఒకసారి నిజ నిజాలు ఆలోచించుకోవాలని.. పాము పడగ నీడన బతుకుతున్నారని తెలిపారు. వైసీపీ నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం కార్యకర్తలను బలిపీఠం ఎక్కిస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి 'నా బడుగు బలహీన వర్గాలు' అని ఓట్లు వేయించుకుని, అధికారంలోకి వచ్చాక తీవ్రంగా ఇబ్బంది పెట్టారన్నారు. ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు బీసీలకు అండగా ఉన్నది తెలుగుదేశం పార్టీయే అని పేర్కొన్నారు. తొలి సంతకంతోనే మెగా డీఎస్సీ అమలు చేసి, కులమతాలకు అతీతంగా ఎంతోమంది బీసీ, బడుగు బలహీన వర్గాల యువతకు ఉద్యోగాలు అందించామని వెల్లడించారు.

బీసీలను బ్యాక్‌బోన్‌గా మారుస్తూ ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రా మికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# మహిళా ఎస్ఐపై దాడి కేసు
## వైసీపీ నేత చింతాడ రవికుమార్ అరెస్ట్



**శ్రీకాకుళం జిల్లా:** శ్రీకాకుళం జిల్లాలోని ఆమదాలవలస వైసీపీ ఇన్‌చార్జి చింతాడ రవి కుమార్‌ను ఏపీ పోలీసులు ఈరోజు అరెస్ట్ చేశారు. చిలకపాలెం వద్ద రవిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మహిళా ఎస్ఐపై దాడి కేసులో అతను ఏ-1గా ఉన్నారు. పది రోజులుగా పోలీసులు కళ్లుగప్పి రవి తిరుగుతున్నాడు. గత నెల 30వ తేదీన మాజీమంత్రి అప్పలరాజు ములాఖత్ కోసం వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రీకాకుళం జిల్లాకు వచ్చారు.

ఈ సందర్భంగా భారీగా కార్యకర్తలతో జగన్‌కు స్వాగతం పాలకటానికి చింతాడ రవి వచ్చాడు.కొట్టా రోడ్డు వద్ద బందో బస్తులో ఉన్న మహిళా ఎస్ఐపై దురుసుగా ప్రవర్తించటంతో పాటు అసభ్యంగా రవి, అతని అనుచరులు వ్యవ హరించారు.

ఈ ఘటనపై ఏపీ ప్రభు త్వం సీరియస్ అయింది. ఈ క్రమ ంలోనే చింతాడ రవితో పాటు 28 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి అతను పరారీలో ఉన్నాడు. రవి కోసం విస్తృతంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు గాలిం చారు. ఇవాళ సాయంత్రం 7 గంటల సమ యంలో ఎచ్చెర్ల మండలం చిలకపాలెం వద్ద చింతాడ రవికుమార్‌ను పోలీసులు అదు పులోకి తీసుకు న్నారు.

మంచితనం దినపత్రిక
MANCHITANAM JOURNALIST DAILY
TGTEL/25/A4111

## కేంద్ర బిల్లులకు శిరోమణి అకాలీదళ్ మద్దతు

### పంజాబ్‌లో బీజేపీతో పొత్తు ఖాయమేనా



కేంద్ర ప్రభుత్వం వచ్చే వారం రెండు కీలక బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్న సంగతి తెలిసిందే. నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లుతోపాటు, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లులను కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. ఇందుకోసం ఆగష్టు 10, సోమవారం నుంచి ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ఎన్‌డీయే ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పరిస్థితుల్లో ఈ బిల్లులకు మద్దతు ఇచ్చేందుకు పంజాబ్‌కు చెందిన శిరోమణి అకాలీదళ్ పార్టీ సిద్ధమైంది. మహిళా బిల్లుకు మద్దతు ఇస్తున్నామని శనివారం అధికారికంగా ప్రకటించింది.మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని అకాలీదళ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు సుక్బీర్ సింగ్ బాదల్ వెల్లడించారు. శనివారం పార్టీ అగ్రనేతలతో చర్చించిన అనంతరం దీనిపై నిర్ణయం తీసుకున్నామన్నారు. అంతకుముందు.. శుక్రవారం ఆయన ప్రధాని మోదీని ఢిల్లీలో కలిసిన సంగతి తెలిసిందే. మరుసటి రోజే ఆయన మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ప్రకటించారు. మహిళా సాధికారతకు, గౌరవానికి సంబంధించి సిక్కు గురువులు నేర్పిన పాఠాలు తమకు స్ఫూర్తి అని ఆ పార్టీ ప్రకటించింది. ఇదే సమయంలో డీలిమిటేషన్ బిల్లుకు కూడా మద్దతు తెలిపింది. అయితే, అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాధాన్యం ఉండేలా నియోజకవర్గాల విభజన జరగాలని కోరింది. డీ లిమిటేషన్ బిల్లు ద్వారా ప్రస్తుతం అన్ని సభల్లో ఉన్న ప్రజాప్రతినిధుల శాతాన్ని అదనంగా 50 శాతం పెంచనుంది. ఈ నేపథ్యంలో వెంటనే డీలిమిటేషన్‌తోపాటు, మహిళా బిల్లు అమలు జరగాలని శిరోమణి అకాలిదళ్ కోరుతోంది.ప్రధాని మోదీని.. సుక్బీర్ ఢిల్లీలో కలవడం.. అనంతరం ఈ ప్రకటన రావడం రాజకీయంగా కొత్త చర్చకు దారితీస్తోంది. పంజాబ్‌లో వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శిరోమణి అకాలిదళ్ పొత్తు పెట్టుకునే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో కూడా ఈ పార్టీ బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్‌డీయే కూటమిలో భాగస్వామిగా ఉంది.

అయితే, 2020 లో కూటమి నుంచి బయటకి వచ్చింది. మళ్లీ ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రెండు పార్టీలు దగ్గరవుతున్నట్లు కనిపిస్తోంది. ఇదే సమ యంలో కేంద్రం ప్రవేశపెట్టనున్న రెండు కీల క బిల్లులకు ఈ పార్టీ మద్దతు ఇవ్వడం ఎన్‌డీయే ప్రభుత్వానికి బలంగా మారనుంది.

## మహిళా పేషెంట్‌తో అనుచిత ప్రవర్తన

### సెక్యూరిటీ గార్డును తొలగించిన ఢిల్లీ ఎయిమ్స్




ఢిల్లీలోని ప్రఖ్యాత ఎయిమ్స్‌లో అభ్యంతరకర ఘటన జరిగింది. ఒక మహిళా పేషెంట్‌తో సెక్యూరిటీ గార్డు అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో అతడిపై ఢిల్లీ ఎయిమ్స్ చర్యలు తీసుకుంది. అతడిని విధుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవల ఈ ఘటన జరిగింది. ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఒక మహిళా పేషెంట్‌తో అక్కడ విధుల్లో ఉన్న ధనంజయ్ సింగ్ అనే సెక్యూరిటీ గార్డు అనుచితంగా ప్రవర్తించాడు. దీనిపై పేషెంట్ కుటుంబ సభ్యులు ఎయిమ్స్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న ఎయిమ్స్ ఉన్నతాధికారులు దీనిపై విచారణ జరిపారు. ఈ ఘటనలో గార్డు ధనంజయ్ సింగ్ అభ్యంతరంగా ప్రవర్తించినట్లు తేలింది. దీంతో వెంటనే అతడిని విధుల్లోంచి తొలగిస్తున్నట్లు ఎయిమ్స్ ప్రకటించింది. అంతేకాదు.. అతడికి జరిమానా కూడా విధిస్తున్నట్లు తెలిపింది. అలాగే, ఈ అంశంపై పోలీసులకు ఫిర్యాదు చేసి, ఎఫ్‌ఐఆర్ కూడా నమోదు చేయించామని ఒక ప్రకటనలో పేర్కొంది. నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. న్యూఢిల్లీ ఎయిమ్స్ పరిధిలో మహిళలపై లైంగిక వేధింపులు, అనుచిత ప్రవర్తనకు సంబంధించిన ఘటనల్ని ఉపేక్షించేది లేదని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మహిళా రోగులు, వారి సంబంధీకుల భద్రత, గౌరవానికి కట్టుబడి ఉన్నామని వివరించింది.

### ద్రోహులకు టైమ్ కేటాయిస్తారుగానీ యువతకు

#### కేటాయించలేరా ప్రధాని మోదీపై ఉద్ధవ్ థాకరే



శివసేన అధినేత ఉద్ధవ్ థాక్రే ప్రధాని నరేంద్రమోదీ పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దేశంలో ఆందోళనలు చేపడుతున్న యువత సమస్యలను పట్టించుకోని ప్రధాని.. తమ పార్టీని చీల్చి బీజేపీతో అంటకాగుతున్న ద్రోహులతో సమావేశమయ్యేందుకు మాత్రం సమయం కేటాయించారని విమర్శించారు. శనివారం ముంబైలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో థాక్రే మాట్లాడారు.
శుక్రవారం ఎన్డీయే కూటమితో జరిగిన బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ అనంతరం, ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన ఆరుగురు నూతన ఎంపీలతో ప్రధాని మోదీ భేటీ కావడాన్ని ఉద్ధవ్ థాకరే ప్రస్తావించారు. సుప్రీంకోర్టులో శివసేన వర్గాల పిటిషన్లపై విచారణ జరుగుతున్న తరుణంలో న్యాయస్థానాన్ని భయపెట్టేందుకే ఈ భేటీని ఏర్పాటు చేశారా. సమావేశమవుతారు.కోర్టును భయపెట్టాలని చూస్తున్నారా' అని ఉద్ధవ్ థాక్రే నిలదీశారు.

## స్వాతంత్య్ర పోరాటంలో వాళ్ల పాత్ర శూన్యం

### బీజేపీ ఆరెస్సెస్‌లపై ఖర్గే ఫైర్



**ఉత్తరాఖండ్:** మల్లికార్జున ఖర్గే భారతీయ జనతా పార్టీ పైన, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పైన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర శూన్యమని, వారి నుంచి కాంగ్రెస్ పార్టీ దేశ భక్తి పాఠాలు నేర్చుకోవాల్సిన అవసరం లేదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.
బీజేపీ లేదా ఆర్ఎస్ఎస్ నాయకులెవరూ దేశ స్వాతంత్ర్యం కోసం జైలుకు వెళ్లలేదని ఖర్గే మండిపడ్డారు. ఒకవేళ ఎవరైనా జైలుకు వెళ్లి ఉంటే, వారు గతంలో కాంగ్రెస్‌లో ఉండి ఆ తర్వాత మారినవారే తప్ప అసలైన బీజేపీ/ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్నవారు కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడమే కాకుండా, ప్రజాస్వామ్యాన్ని రక్షించిందని, కాంగ్రెస్ నాయకులే నిజమైన దేశభక్తులని ఆయన స్పష్టంచేశారు.బెదిరింపులకు కాంగ్రెస్ పార్టీ భయపడదని ఖర్గే ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని కొనియాడారు. బీజేపీ నాయకుల్లా కాకుండా రాహుల్ గాంధీ స్వయంగా ప్రజల్లోకి వెళ్తూ యువకులు, రైతులు, విద్యార్థులు, పేదల సమస్యలను అర్థం చేసుకుంటున్నారని అన్నారు. ఆగస్టు 8న మహాత్మా గాంధీ ప్రారంభించిన 'క్విట్ ఇండియాస ఉద్యమాన్ని ఖర్గే ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.'డూ ఆర్ డై' నినాదంతో దేశ ప్రజలంతా ఏకమై బ్రిటిష్ పాలకులను పారద్రోలారని ఖర్గే అన్నారు. దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్ సైనికుల త్యాగాలను ఆయన ప్రశంసించారు.

కుమావూన్, గర్వాల్ రెజిమెంట్ల ప్రాముఖ్యాన్ని, తొలి పరమ్ వీర్ చక్ర గ్రహీతను స్మరించుకుంటూ, ఉత్తరా ఖండ్ ప్రజలు దేశ రక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కాగా, హల్ద్వానీలో ని రామ్ లీలా మైదానంలో ఇవాళ జరిగిన ఈ బహిరంగ సభ ద్వారా కాంగ్రెస్ పార్టీ.. రాబో యే ఎన్నికల బరిలో తమ స్వాతంత్ర్య పోరాట చరిత్రను, రాజ్యాంగ పరిరక్షణను ప్రధాన అస్త్రాలుగా మలచుకుని ముందుకు సాగ నున్నట్లు చాటిచెప్పింది.

## రష్యా ఆంక్షల బిల్లుకు అమెరికా సెనేట్ ఆమోదం

### భారత్‌పై 100 శాతం టారిఫ్ విధించే అవకాశం



**వాషింగ్టన్:** రష్యాపై ఆంక్షల బిల్లును శుక్రవారం అమెరికా సేనేట్‌ఆమోదించింది. దీని వల్ల అమెరికా, చైనా లాంటి దేశాలకు భారీ టారిఫ్ ప్రమాదం పొంచి ఉన్నది. రష్యా వద్ద ఇంధనం, గ్యాస్ కొనుగోలు చేస్తున్న దేశాలపై సుమారు వంద శాతం వరకు అమెరికా టారిఫ్ విధించే అవకాశాలు ఉన్నాయి. రష్యా వద్ద ఆయిల్ కొనడం వల్ల ఆ దేశ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, దీని వల్ల ఆ దేశం ఉక్రెయిన్‌పై యుద్ధం కొనసాగించే అవకాశాలు ఉన్నట్లు అమెరికా భావిస్తున్నది. ఈ నేపథ్యంలో రష్యా మీద ఆధారపడే దేశాలకు షాక్ ఇవ్వాలని ట్రంప్ సర్కారు ఆలోచిస్తున్నది.దివంగత రిపబ్లికన్ సేనేటర్ లిండ్సే ఓ గ్రహమ్ పేరు మీద ఆ బిల్లను సేనేట్‌లో పాస్ చేశారు. 86–11 ఓట్ల తేడాతో ఆ బిల్లు ఓకే అయ్యింది. రష్యాపై ఆర్థిక వత్తిడి తేవాలన్న ఉద్దేశంతో ఈ బిల్లును రూపొందించారు. మాస్కోతో ఇంధన వాణిజ్యం నిర్వహిస్తున్న దేశాలను టార్గెట్ చేయాలని అమెరికా భావిస్తున్నది. ఈ బిల్లు ద్వారా అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. రష్యా దగ్గర ఆయిల్ కొనే దేశాలపై వంద శాతం టారిఫ్ విధించే అవకాశాలు ఉన్నాయి. ఇండియా, చైనాతో పాటు మొత్తం 5 కీలక దేశాలపై ఆ ప్రభావం పడనున్నది.

## 7 నెలల గర్భిణి భార్యను హత్య చేసిన ఆర్మీ జవాన్

### ప్రమాదంగా చిత్రీకరించే యత్నం



**మహారాష్ట్ర:** మహారాష్ట్ర లో ఒక ఆర్మీ జవాన్ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఏడు నెలల గర్భిణి అయిన భార్యను గొంతునులిమి హత్య చేశాడు. అనంతరం ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించాడు. కానీ, చివరకు నేరం బయటపడి పోలీసులకు చిక్కాడు. ఈ ఘటన మహారాష్ట్రలోని వాసిం జిల్లాలో గురు వారం మధ్యాహ్నం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ధ్యానేశ్వర్ మాడ్నే (28) అనే వ్యక్తి ఆర్మీలోని మరాఠా బెటా లియన్‌లో పని చేస్తున్నాడు. అతడి భార్య దీపాలి ఏడు నెలల గర్భిణి. ఇటీవల అతడు సెలవుపై ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో భార్య దీపాలితో గురువారం మధ్యాహ్నం గొడవ జరిగింది. దీంతో భార్య గొంతు నులిమి హత్యకు యత్నించాడు.అప్పటికే ఆమె స్పృహ తప్పి పడిపోయి, కొన ఊపిరితో ఉంది. అయితే, ఆమెను వెంటనే ఒక ప్రైవేటు అంబులెన్స్‌లో స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆస్పత్రికి తరలించాడు. ఆమె పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యులు ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేశారు. దీంతో ఆమెను ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. ప్రమాదవశాత్తు తన భార్య పడిపోయిందని వైద్యులతో చెప్పాడు. కానీ, వైద్యులకు అతడిపై అనుమానం వచ్చింది. ఎందుకంటే ఆమె మెడపై గాయాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గొంతునులిమినట్లుగా గాయాలున్నాయి. దీంతో వైద్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈలోపు మధ్యాహ్నం 3.00 గంటలకు దీపాలి కుటుంబ సభ్యులకు ధ్యానేశ్వర్ సమాచారం అందించాడు. దీపాలి ఇంట్లో పడిపోయిందని, ఆమె పరిస్థితి విషమంగా ఉందని చెప్పాడు. మధ్య ప్రదేశ్‌లో ఉంటున్న వారు సాయంత్రం ఆస్పత్రికి వచ్చి చూసేసరికి దీపాలి మరణించింది. అప్పటికే ఈ ఘటనపై వైద్యుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు ధ్యానేశ్వర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై మహిళ కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది.ధ్యానేశ్వర్‌కు వేరే మహిళతో వివాహేతర సంబంధం ఉందని, ఈ విషయంలో భార్యాభార్తల మధ్య కొంత కాలంగా వివాదం నడుస్తోందని చెప్పారు. అతడి వివాహేతర సంబంధం కారణంగా తమ సోదరి దీపాలిని అతడు తీవ్రంగా వేధించేవాడని ఆమె సోదరుడు రాహుల్ చెప్పాడు.

దీంతో కొద్ది రోజుల క్రితం ఇరు కుటుంబాల వాళ్లు కూర్చుని, అతడికి నచ్చజెప్పినట్లు వెల్లడించారు. అయితే, ఆ తర్వాత నుంచి మళ్లీ దీపాలిని వేధించేవాడని పోలీసులకు తెలిపారు. ఈ అంశంపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు..

భర్త ధ్యానేశ్వర్‌ను అరెస్టు చేశారు. అతడితోపాటు అత్తామా మలపై కూడా హత్య కేసు నమోదు చేశామ మని పోలీసులు తెలిపారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు.

## మొజ్తాబా ఖమేనీ ఆరోగ్యం విషమం

### ఆస్పత్రికి తరలింపు ఇజ్రాయిల్ మీడియా



**జెరుసలాం:** ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ ఆరోగ్యం తీవ్రంగా క్షీణించినట్లు తెలుస్తోంది. దీంతో ఆయన్ను ఆస్పత్రికి తరలించారు. ఇజ్రాయిలీ మీడియాలో దీనికి సంబంధించిన కథనం వెలుబడింది. ఇరాన్ వర్గాలను ఉటంకిస్తూ ఛానల్ 14 ఓ వార్తను ప్రసారం చేసింది. ఇరాన్ అధ్యక్షుడు మాసౌద్ పెజెష్కియాన్ ప్రభుత్వ వర్గాలు కూడా ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ దేశంలో ఉన్న ఉన్నత స్థాయి అధికారుల దగ్గర మొజ్తాబా ఖమేనీ సమాచారం ఉన్నట్లు తెలిసింది. మొజ్తాబా ఖమేనీ మరణ వార్తను త్వరలోనే విన్నా ఆశ్చర్యం లేదని జెరుసలాం పోస్టు తన కథనంలో పేర్కొన్నది
ఫిబ్రవరి 28వ తేదీన జరిగిన దాడిలో ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే ఆయన మరణం నేపథ్యంలో సుప్రీంనేతగా అలీ ఖమేనీ కుమారుడైన మొజ్తాబా ఖమేనీ విధులు నిర్వర్తించారు. కానీ అమెరికా–ఇజ్రాయిల్ దాడిలో మొజ్తాబా కూడా గాయపడినట్లు తెలిసింది.

ఫిబ్రవరి 28వ తేదీ దాడి నుంచి ఇప్ప టి వరకు మొజ్తాబా ఆచూకీ లేదు. అమెరికా దాడిలో మొజ్తాబా తీవ్రంగా గాయ పడ్డారని, ఆయన్ను గుర్తించడం కష్టమే అని కొన్ని వార్తలు అప్పట్లో వెలుబడ్డాయి. రహస్య ప్రదేశంలో చికిత్స పొందుతున్న ఆయన.. ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇస్తు న్నారు. అయితే మొజ్తాబాతో నేరుగా మాట్లాడే అవకాశాలు చాలా తక్కువే అని అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తెలిపారు.

## జన్మతః పౌరసత్వంపై ట్రంప్ పిడుగు ఇండియన్స్ పిల్లలకు ఇబ్బందులు



**న్యూయార్క్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో షాక్ ఇచ్చారు. ఇప్పటికే హెచ్–1బీ వీసా, గ్రీన్‌కార్డులపై ఎన్నో ఆంక్షలు పెడుతున్న ట్రంప్.. ఇప్పుడు జన్మతః వచ్చే పౌరసత్వాన్ని నియంత్రించేందుకు రెండు కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ల మీద సంతకం చేశారు. దీని ముఖ్య ఉద్దేశం అమెరికాలో విదేశీయుల పిలలకు జన్మతః పౌరసత్వాన్ని రాకుండా చేయడమే. అమెరికాలో పుట్టిన వారందరినీ అమెరికన్లుగానే పరిగణించాలని యూఎస్ సుప్రీంకోర్టు గత నెలలో తీర్పునిచ్చిన క్రమంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సారి మరికొన్ని మార్పులు చేస్తున్నామని చెప్పారు.
1986లో అమోదించిన 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం.. విదేశీయులు అమెరికాకు వచ్చి జన్మనిస్తే వారి పిల్లలకు జన్మతః అమెరికా పౌరసత్వం దక్కుతుంది. దీన్ని నియంత్రించాలని ట్రంప్ చాలా ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు ట్రంప్ తీసుకొస్తున్న ఉత్తర్వుల వల్ల భారతీయుల పిల్లలు అమెరికా పౌరసత్వం పొందడం చాలా కష్టతరం అయ్యేలా ఉంది. ప్రతి ఏటా భారతీయుల పిల్లలు 2.5 లక్షల మంది అమెరికాలో జన్మిస్తున్నారు. ఇప్పుడు వారందరికీ పౌరసత్వం విషయంలో ఇబ్బందులు ఎదురు కానున్నాయి.

**విదేశీ జర్నలిస్టు వీసాలపై కొత్త రూల్**

యూఎస్‌లో పనిచేయడానికి వీసాల కోసం ఐప్లై చేసుకునే విదేశీ జర్నలిస్టులకు ట్రంప్ ప్రభుత్వం కొత్త రూల్ తీసుకొచ్చింది. ఇక నుంచి వారి సోషల్ మీడియా ఖాతాలను కూడా పరిశీలించనున్నట్టు యూఎస్ స్టేట్ డిపార్టుమెంట్ తెలిపింది. ట్రంప్ రూల్ ప్రకారం అమెరికా వీసా కావాలనుకునేవారు కచ్చితంగా వారి సోషల్ మీడియా ఖాతాలను వెల్లడించాల్సిందే. ఇప్పుడు ఈ రూల్‌ను అంతర్జాతీయ మీడియా ప్రతినిధులకు కూడా విస్తరించనున్నారు. యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి మాట్లాడుతూ.. విదేశీ జర్నలిస్టులు యూఎస్ వీసాకు అర్హులా కాదా అనే విషయాన్ని వారి సోషల్ మీడియా ఖాతాల ద్వారా తెలుసుకున్న తర్వాతే జారీ చేస్తామని ఇది అత్యంత కీలకమని తెలిపారు.

TGTEL/25/A4111
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY

# తరచూ కాళ్లు చేతులు తిమ్మిర్లు పడుతున్నాయా
## అయితే ఈ చిట్కాలు మీ కోసమే

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో చాలా మంది ఎదుర్కొంటున్న సాధారణ ఆరోగ్య సమస్యల లో కాళ్లు, చేతులు తిమ్మిర్లు పట్టడం కూడా ఒకటిగా మారిపోయింది. కొంతమందిలో కాసేపు కూర్చొని లేచినా తిమ్మిర్లు ఇబ్బంది పెడుతాయి. రాత్రి నిద్రలో కూడా హఠాత్తుగా కాళ్లు, చేతులు మొద్దుబారిపోయినట్లు అనిపిస్తుంటాయి. ఇలా తిమ్మిర్లు రావడమనేది సాధారణంగా రక్త ప్రసరణ సరిగ్గా జరగకపోవడం వల్ల జరుగుతుంది. కొన్ని సందర్భాల్లో నరాలపై ఒత్తిడి పడటం వల్ల కూడా ఇలా అవుతుంది. అయితే కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా ఈ సమస్య నుంచి బయటపడవచ్చు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..



**తిమ్మిర్ల కారణాలు**

**నరాలపై ఒత్తిడి**

ఒకే స్థితిలో ఎక్కువ సేపు కూర్చోవడం లేదా పడుకోవడంవల్ల నరాలపై ఒత్తిడి పడి మెదడుకు చేరే సంకేతాలు తాత్కాలికంగా ఆగిపోతాయి. దీనివల్ల ఆ భాగం మొద్దు బారుతుంది.

**పోషకాహార లోపం**

శరీరంలోని నరాలు ఆరోగ్యంగా పనిచేయడానికి విటమిన్ బీ12, బీ6, మెగ్నీషియం ఎంతో అవసరం. వీటి లోపం ఏర్పడినప్పుడు నరాలు బలహీనపడి తిమ్మిర్లు వస్తుంటాయి.

**మధుమేహం**

రక్తంలో చక్కెర స్థాయిలు దీర్ఘకాలంపాటు అదుపులో లేకపోతే అది నరాల వ్యవస్థను దెబ్బతీస్తుంది. దీనిని 'డయాబెటిక్ న్యూరోపతి' అంటారు.

**రక్త ప్రసరణ సమస్యలు**

శరీరంలోని చివరి భాగాల (చేతి వేళ్లు, కాలి వేళ్లు) కు రక్త సరఫరా సరిగ్గా జరగనప్పుడు కూడా తిమ్మిర్లు రావచ్చు.

**వెన్నెముక సమస్యలు**

మెడ లేదా నడుము భాగంలో వెన్నుపూసల మధ్య నరాలు నొక్కుకుపోయినప్పుడు, ఆ నరం ప్రవహించే చెయ్యి లేదా కాలికి తరచూ తిమ్మిర్లు పడుతుంటాయి.

**నివారణకు చిట్కాలు**

**వ్యాయామం**

రోజూ కనీసం 30 నిమిషాల నడక లేదా యోగా చేయడంవల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ముఖ్యంగా స్ట్రెచింగ్ వ్యాయామాలు తిమ్మిర్లను తగ్గిస్తాయి.

**పోషకాహారం**

రాగిజావలో కాల్షియం, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకలు, నరాలకు శక్తినిస్తాయి. అరటిపండు (పొటాషియం కోసం), ఖర్జూరం, ఆకుకూరలు తీసుకోవాలి.

**నీరు ఎక్కువగా తాగడం**

రోజుకు కనీసం 3-4 లీటర్ల నీరు తాగాలి. ఇది కండరాలు, నరాలు సాఫీగా పనిచేయడానికి సహాయపడుతుంది.

**గోరువెచ్చని నూనెతో మర్దన**

తిమ్మిర్లు వచ్చేచోట గోరువెచ్చటి కొబ్బరి నూనె లేదా ఆవనూనెతో సున్నితంగా మర్దన చేయడంవల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది.

**సరైన భంగిమ**కూర్చున్నప్పుడు లేదా పడుకున్నప్పుడు నరాలపై ఒత్తిడి పడకుండా చూసుకోవాలి. ఎక్కువసేపు ఒకే భంగిమలో కూర్చోకుండా మధ్యమధ్యలో చిన్న విరామం తీసుకుని అటూఇటూ నడవాలి.

# విటమిన్ బి6 మన శరీరంలో ఎన్ని విధులను
## నిర్వర్తిస్తుందంటే దీని ఉపయోగాలు చెప్పలేనివి

ఆహారం మన శరీరానికి ఇంధనం లాంటిది. అయితే మనం తీసుకునే ఆహారం శరీరానికి అవసరమైన శక్తిగా ఎలా మారుతుంది? ఇందులో విటమిన్ బి6 కీలక పాత్ర పోషిస్తుంది. ఇది నీటిలో కరిగే పోషకం. ఆహారాన్ని శక్తిగా మార్చే ప్రక్రియలో సహాయపడటంతోపాటు మెదడు, నాడీ వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి కూడా ఇది అవసరం. నీటిలో కరిగే పోషకాలను శరీరం ఎక్కువకాలం నిల్వ చేసుకోలేకపోవడంతో, ప్రతిరోజూ ఆహారం ద్వారా తగినంత విటమిన్ బి6ని పొందడం అవసరం. వయస్సు, లింగాన్ని బట్టి విటమిన్ బి6 రోజువారీ అవసరం మారుతుంది. గర్భిణీలు, పాలిచ్చే మహిళలకు కూడా దీని అవసరం భిన్నంగా ఉంటుంది. టర్కీ, అవకాడో, చికెన్, పిస్తా, ట్యూనా చేప, శనగలు, అమరాంత్, పొద్దుతిరుగుడు విత్తనాలు, నువ్వులు, అరటిపండ్లు, ఆలుగడ్డపలు, ఫోర్టిఫైడ్ సీరియల్స్, బీన్స్ వంటి ఆహారాల్లో విటమిన్ బి6 లభిస్తుంది.




**గుండె ఆరోగ్యానికి..**

విటమిన్ బి6 గుండె ఆరోగ్యానికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారం తీసుకున్నప్పుడు రక్తంలో హోమోసిస్టీన్ అనే అమైనో ఆమ్లం ఏర్పడుతుంది. ఇది అధికంగా ఉంటే వాపు, గుండె సంబంధిత సమస్యల ప్రమాదం పెరుగుతుంది. రక్తంలోని హోమోసిస్టీన్ స్థాయిలను నియంత్రించడంలో విటమిన్ బి6 సహాయపడుతుంది. ఫోలేట్‌తో కలిసి తీసుకున్నప్పుడు హోమోసిస్టీన్ స్థాయిలను తగ్గించడంలో, భవిష్యత్తులో గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను నిర్వహించడంలో కూడా ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది. మెదడు పనితీరుకు కూడా విటమిన్ బి6 అవసరం. హోమోసిస్టీన్ అధికంగా ఉండటం నాడీ వ్యవస్థ పనితీరుపై ప్రభావం చూపిస్తుంది. విటమిన్ బి6 లోపం వల్ల జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం వంటి మెదడు పనితీరులో సమస్యలు వచ్చే అవకాశం ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అంతేకాకుండా అల్జీమర్స్, డిమెన్షియా వంటి సమస్యల ప్రమాదంతోనూ విటమిన్ బి6 లోపం సంబంధం కలిగి ఉంటుంది.

**మానసిక స్థితికి..**

మన మానసిక స్థితిపై కూడా విటమిన్ బి6 ప్రభావం చూపిస్తుంది. మెదడులో సెరొటోనిన్, నోర్‌ఎపినెఫ్రిన్ వంటి మూడ్‌కు సంబంధించిన హార్మోన్ల ఉత్పత్తిలో ఇది సహాయపడుతుంది. వీటి ఉత్పత్తి సక్రమంగా ఉండటం వల్ల మానసిక స్థితి మెరుగుపడటానికి తోడ్పడుతాయి. విటమిన్ బి6 తగినంతగా లభించడం డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. రక్తహీనతను నివారించడంలోనూ విటమిన్ బి6 పాత్ర ఉంటుంది. రక్తంలోని హిమోగ్లోబిన్ శరీరంలోని వివిధ భాగాలకు ఆక్సిజన్‌ను చేరవేస్తుంది. హిమోగ్లోబిన్ తయారీలో విటమిన్ బి6 అవసరం. హిమోగ్లోబిన్ లోపం వల్ల రక్తహీనత ఏర్పడి అలసట, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అందువల్ల ఆహారం ద్వారా తగినంత విటమిన్ బి6 పొందడం రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. కళ్ల ఆరోగ్యానికి కూడా విటమిన్ బి6 ఉపయోగపడుతుంది. సరైన పోషకాలు అందకపోవడం, పోషకాహార లోపాలు కంటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయి. విటమిన్ బి6ను ఫోలేట్, మరికొన్ని పోషకాలతో కలిపి తీసుకోవడం వల్ల కొన్ని కంటి సమస్యలు, చూపు కోల్పోయే ప్రమాదాన్ని తగ్గించవచ్చని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

**రక్తపోటు సమస్యకు..**

రక్తపోటు ఉన్నవారికి కూడా విటమిన్ బి6 ఉపయోగపడే అవకాశం ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. దీని వినియోగం పెరగడం వల్ల హైబీపీ ఉన్నవారిలో రక్తపోటు తగ్గే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ధమనుల్లో కొవ్వు లేదా ప్లాక్ పేరుకుపోకుండా నిరోధించడంలో ఇది సహాయపడుతుంది. తద్వారా గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. మహిళల్లో నెలసరి ముందు కనిపించే పీఎంఎస్ లక్షణాలను తగ్గించడంలో కూడా విటమిన్ బి6 ఉపయోగపడుతుంది. రొమ్ముల్లో నొప్పి, వికారం, కడుపులో మంటలు లేదా తిమ్మిర్లు వంటి కొన్ని లక్షణాల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. నెలసరి ప్రారంభానికి సుమారు 10 రోజుల ముందు బి కాంప్లెక్స్ విటమిన్లు తీసుకోవాలి. ఆస్తమా ఉన్నవారికి కూడా విటమిన్ బి6 ఉపయోగపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆస్తమా దాడుల తీవ్రత లేదా తరచుదనం తగ్గే అవకాశం ఉంటుంది. వీజింగ్ వంటి కొన్ని లక్షణాలు కూడా తగ్గుతాయి.

**నిద్రలేమి ఉంటే..**

నిద్ర సమస్యలు, ముఖ్యంగా నిద్రలేమితో బాధపడేవారికి విటమిన్ బి6 ఉపయోగపడుతుంది. శరీరంలో మెలటోనిన్ ఉత్పత్తికి ఇది సహాయపడుతుంది. మెలటోనిన్ మన శరీరంలోని నిద్ర-మేల్కొనే సమయాలను నియంత్రించే హార్మోన్. ఇది సక్రమంగా పనిచేయడం వల్ల ఎప్పుడు నిద్రపోవాలి, ఎప్పుడు మేల్కొనాలి వంటి శరీర సహజ చక్రం మెరుగ్గా కొనసాగుతుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా విటమిన్ బి6, మెగ్నీషియం కలిపి ఉపయోగపడతాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇతర ఆరోగ్య సమస్యల కారణంగా కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉన్నవారికి ఇది ప్రత్యేకంగా ఉపయోగకరంగా ఉంటుంది. అయితే విటమిన్ బి6 ఆరోగ్యానికి అవసరమైన పోషకమే అయినప్పటికీ, అవసరానికి మించి సప్లిమెంట్ల రూపంలో తీసుకోవడం సరైం ది కాదు. రోజువారీ అవసరం వయస్సు, లింగం, గర్భధారణ, పాలిచ్చే దశ వంటి అంశాలను బట్టి మారుతుంది. కాబట్టి విటమిన్ మంచిది.

# ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు పాటించాల్సిన డైట్ ఇదే
## దీంతో లివర్‌కు ఎంతో మేలు



కాలేయం మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో ఒకటి. జీర్ణవ్యవస్థ నుంచి వచ్చే రక్తాన్ని శుద్ధి చేయడం, శరీరంలోని విషపదార్థాలను తొలగించడం, మందులను జీర్ణక్రియకు అనుకూలంగా మార్చడం, పిత్తరసాన్ని ఉత్పత్తి చేయడం వంటి అనేక కీలక విధులను నిర్వహిస్తుంది. ప్రోటీన్ల తయారీ, రక్తం గడ్డకట్టడం, కొలెస్ట్రాల్ నియంత్రణ, రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడం, ఇన్ఫెక్షన్లతో పోరాడటం వంటి పనుల్లోనూ ఇది కీలక పాత్ర పోషిస్తుంది. అయితే కాలేయంలో కొవ్వు అధికంగా పేరుకుపోతే ఫ్యాటీ లివర్ సమస్య ఏర్పడే అవకాశం ఉంటుంది. ఫ్యాటీ లివర్‌లో ప్రధానంగా రెండు రకాలున్నాయి. ఒకటి ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ కాగా, మరొకటి నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్. కాలేయం తన సాధారణ విధులను సక్రమంగా నిర్వహించలేని స్థాయిలో కొవ్వు పేరుకుపోయినప్పుడు ఈ సమస్య తలెత్తుతుంది. సాధారణంగా మనం తీసుకునే కార్బోహైడ్రేట్లు, కొవ్వులు శరీరానికి అవసరమైన దానికంటే ఎక్కువగా ఉన్నప్పుడు వాటిలో కొంత భాగం కొవ్వుగా నిల్వ అవుతుంది. కొంతకాలానికి ఈ అదనపు కొవ్వు కాలేయంలోనూ, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లోనూ పేరుకుపోతుంది. కాలేయ బరువులో 5 నుంచి 10 శాతానికి పైగా కొవ్వు ఉంటే దాన్ని ఫ్యాటీ లివర్‌గా పరిగణిస్తారు.

**లక్షణాలు ఇవే..**

ఫ్యాటీ లివర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే జీవనశైలిలో మార్పులు చేయడం ద్వారా పరిస్థితిని మెరుగుపరుచుకునే అవకాశం ఉంటుంది. ఈ సమస్యకు ప్రత్యేకమైన లక్షణాలు తప్పనిసరిగా కనిపించవు. కొందరిలో అలసట, పొత్తికడుపులో అసౌకర్యం వంటి సాధారణ లక్షణాలు కనిపిస్తాయి. పరీక్షల్లో కాలేయం పరిమాణం పెరిగినట్లు కూడా గుర్తిస్తారు. కాలేయంలో పేరుకుపోయిన కొవ్వు వాపులకు దారితీస్తే అలసట, గందరగోళం, పొత్తికడుపు నొప్పి, బరువు తగ్గడం, ఆకలి తగ్గడం, శారీరక బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన పరిస్థితుల్లో పొత్తికడుపు ఉబ్బడం, కామెర్లు రావడం, సులబంగా రక్తస్రావం కావడం వంటి సమస్యలు కూడా ఎదురయ్యే అవకాశం ఉంటుంది. ఊబకాయం, మధుమేహం ఫ్యాటీ లివర్‌కు ముఖ్యమైన కారణాల్లో భాగంగా ఉన్నాయిజ. వీటితో పాటు కొవ్వు, చక్కెర అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం, అధికంగా మద్యం సేవించడం, జన్యుపరమైన కారణాలు, వేగంగా బరువు తగ్గడం, కొన్ని మందుల దుష్ప్రభావాలు, రక్తంలో కొవ్వు స్థాయిలు అధికంగా ఉండటం వంటి కారణాలు కూడా ఫ్యాటీ లివర్‌కు దారితీస్తాయి.

**ఆహారపు అలవాట్లు ముఖ్యం..**

ఫ్యాటీ లివర్‌ను నియంత్రించడంలో ఆహారపు అలవాట్లకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా ప్రాసెస్డ్ ఫుడ్స్, చక్కెర అధికంగా ఉండే ఆహారాన్ని తగ్గించడం ఉపయోగకరంగా ఉంటుంది. మైదా, తెల్ల చక్కెర వినియోగాన్ని తగ్గించడంతోపాటు మద్యం తీసుకోవడం పూర్తిగా మానేయడం లేదా గణనీయంగా తగ్గించడం కూడా ముఖ్యం. తాజా పండ్లు, కూరగాయలను ఎక్కువగా తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందడంతోపాటు అదనపు కొవ్వును తగ్గించుకోవడంలో సహాయపడతాయి. తీసుకునే కేలరీలను నియంత్రించడం ద్వారా శరీరానికి అవసరమైన శక్తి, తీసుకునే ఆహారం మధ్య సమతుల్యతను పాటించవచ్చు. తాజా పండ్లు, కూరగాయలు, ఆలివ్ ఆయిల్, చేపలు ఎక్కువగా ఉండే మెడిటరేనియన్ ఆహార విధానం కూడా ఫ్యాటీ లివర్ ఉన్నవారికి ఉపయోగకరంగా ఉంటుంది. తక్కువ కొవ్వుతో కూడిన ఆహారం, శారీరక వ్యాయామంతో కలిపి తీసుకోవడం కూడా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి.

**వెల్లుల్లి, కాఫీ, గ్రీన్ టీ..**

వెల్లుల్లి ఫ్యాటీ లివర్ ఉన్నవారి ఆహారంలో చేర్చుకోదగిన పదార్థాల్లో ఒకటిగా చెప్పవచ్చు. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల ఫ్యాటీ లివర్ ఉన్నవారిలో శరీర బరువు, కొవ్వు తగ్గే అవకాశం ఉందని ఒక అధ్యయనం సూచించింది. కాఫీలో ఉండే కొన్ని సమ్మేళనాలు నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ నుంచి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి. అందువల్ల ఫ్యాటీ లివర్ ఉన్నవారి ఆహార ప్రణాళికలో కాఫీని కూడా చేర్చుకోవచ్చు. బ్రోకలీ కూడా కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా సహాయపడే కూరగాయగా ఉంది. దీర్ఘకాలం పాటు బ్రోకలీని తీసుకోవడం వల్ల ఎలుకల్లో కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం తగ్గినట్లు ఒక అధ్యయనంలో గుర్తించారు. బ్రోకలీతోపాటు పాలకూర, క్యాబేజీ, కాలీఫ్లవర్ వంటి క్రూసిఫెరస్ కూరగాయలు కూడా కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. గ్రీన్ టీ కూడా ఫ్యాటీ లివర్ ఆహారంలో చేర్చుకోదగిన పానీయం. ఇందులో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల శరీరంలోని కొవ్వు శాతం, రక్తంలో కొవ్వు స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది.

**సోయా, వాల్ నట్స్..**

సోయా లేదా వెయ్ ప్రోటీన్ కూడా కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా సహాయపడతాయి. ముఖ్యంగా టోఫులో కొవ్వు తక్కువగా, ప్రొటీన్ ఎక్కువగా ఉండటం వల్ల ఇది ఫ్యాటీ లివర్ ఉన్నవారికి అనుకూలమైన ఆహారం. వాల్‌నట్స్‌లో ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ ఉన్నవారు వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల కాలేయ పనితీరుకు సంబంధించిన పరీక్షల్లో మెరుగుదల కనిపిస్తుంది. సన్‌ఫ్లవర్ సీడ్స్‌లో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తూ కాలేయాన్ని మరింత నష్టం నుంచి రక్షించడంలో సహాయపడుతుంది. అందువల్ల వీటిని కూడా ఆహాంలో పరిమితంగా చేర్చుకోవచ్చు. ఆలివ్ ఆయిల్‌లో ఉండే ఒమెగా 3 కొవ్వు ఆమ్లాలు కాలేయ ఎంజైమ్‌ల స్థాయిలను తగ్గించడంలో, బరువును నియంత్రించడంలో సహాయపడతాయి. అందువల్ల ఫ్యాటీ లివర్ ఉన్నవారు ఆరోగ్యకరమైన కొవ్వుల వనరుగా ఆలివ్ ఆయిల్‌ను పరిమితంగా ఉపయోగించవచ్చు. అదే సమయంలో ఫ్యాటీ లివర్ ఉన్నవారు మద్యం, అదనపు చక్కెర, రెడ్ మీట్, అధిక ఉప్పు, వేయించిన పదార్థాలు, వైట్ బ్రెడ్, తెల్ల బియ్యం, పాస్తా వంటి ఆహారాలను తగ్గించడం లేదా నివారించడం మంచిది. అయితే ఫ్యాటీ లివర్ పరిస్థితి ఒక్కొక్కరిలో ఒక్కో విధంగా ఉంటుంది. కాబట్టి సరైన చికిత్స, ఆహార ప్రణాళిక కోసం వైద్య నిపుణుల సలహా తీసుకోవడం అవసరం.

# బరువు తగ్గించే మసాలా దినుసులు మన వంటింట్లోనే ఉన్నాయి

బరువు తగ్గాలనుకునేవారు ఆహార నియమాలు, వ్యాయామం, సరైన నిద్ర వంటి అంశాలపై ఎక్కువగా దృష్టి పెడుతుంటారు. అయితే రోజువారీ వంటల్లో ఉపయోగించే కొన్ని మూలికలు, సుగంధ ద్రవ్యాలు కూడా శరీర జీవక్రియకు తోడ్పడతాయి. ముఖ్యంగా కొన్ని మసాలా దినుసులు ఆహారానికి రుచిని పెంచడమే కాకుండా, బరువు నియంత్రణకు ఉపయోగపడే లక్షణాలను కలిగి ఉంటాయని నిపుణులు పేర్కొంటున్నారు. అయితే ప్రతి ఒక్కరి శరీర జీవక్రియ ఒకేలా ఉండదని, వీటి ప్రభావం వ్యక్తికి వ్యక్తికి మారుతుందని గుర్తుంచుకోవాలి. పసుపు అందరి వంటిళ్లలోనూ సాధారణంగా కనిపించే సుగంధ ద్రవ్యం. ఇది శరీరంలో వేడిని పెంచడం ద్వారా జీవక్రియను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారు సూప్‌లు, తాజా కూరగాయలు, నట్స్ వంటి వాటిపై కొద్దిగా పసుపు చల్లుకుని తీసుకోవచ్చు.



**దాల్చిన చెక్క, జీలకర్ర.**

దాల్చిన చెక్క కూడా బరువు నియంత్రణకు ఉపయోగపడే మసాలా దినుసుల్లో ఒకటి. ఇది తీపి పదార్థాలపై కోరికలను తగ్గించడంలో, ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగించడంలో సహాయపడుతుంది. ఓట్స్, పాలు, పెరుగు, టీ లేదా కాటేజ్ చీజ్ వంటి వాటిలో కొద్దిగా దాల్చిన చెక్క పొడి కలుపుకోవచ్చు. కారం ఎక్కువగా ఉండే కేయెన్ పెప్పర్ శరీర జీవక్రియను పెంచే మసాలాగా పనిచేస్తుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను పెంచడం ద్వారా జీవక్రియను ప్రేరేపిస్తుంది. అయితే దీన్ని అధికంగా తీసుకోకుండా పరిమితంగా ఉపయోగించడం మంచిది. జీలకర్ర కూడా బరువు తగ్గడానికి అనుకూలమైన మసాలాగా ఉంటుంది. ఆహారంలో ఒక టీస్పూన్ జీలకర్రను ఉపయోగించడం వల్ల కొవ్వు దహనం పెరుగుతుంది. జీలకర్రను నేరుగా వంటల్లో ఉపయోగించడంతోపాటు, వేయించి పొడి చేసుకుని కూడా తీసుకోవచ్చు. జీలకర్ర నీటిని కూడా బరువు తగ్గడానికి ఉపయోగించే పానీయంగా తీసుకోవచ్చు.

**అల్లం, మిరియాలు..**

అల్లంలో కూడా పసుపు, కేయెన్ పెప్పర్ మాదిరిగా జీవక్రియను ప్రోత్సహించే లక్షణాలు ఉన్నాయి. ముఖ్యంగా చక్కెర, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అల్లం సహాయపడుతుంది. వంటల్లో కొద్దిగా తురిమిన అల్లం కలుపుకోవడం ద్వారా రుచితోపాటు జీవక్రియకు కూడా తోడ్పాటు లభిస్తుంది. మిరియాలు కూడా బరువు నియంత్రణకు ఉపయోగపడే మసాలాల్లో ఒకటిగా ఉన్నాయి. శరీరంలో కొత్త కొవ్వు కణాలు ఏర్పడకుండా నిరోధించడంలో ఇవి సహాయపడతాయి. అందువల్ల వివిధ రకాల ఆహారాల్లో మిరియాలను పరిమితంగా ఉపయోగించవచ్చు.యాలకులు వంటి వంటకాల్లో రుచి, సువాస న కోసం ఉపయోగిస్తారు.

# పోహా వడ తయారు చేసుకోండిలా



**కావలసిన పదార్థాలు:** బియ్యం పిండి - రెండు స్పూన్లు, అటుకులు - కప్పు, పెరుగు - పావు కప్పు, అల్లం పేస్టు - అర స్పూను, ఉల్లిముక్కలు - అర కప్పు, పచ్చి మిర్చి ముక్కలు - స్పూను, కరివేపాకు రెబ్బలు - రెండు, కొత్తిమీర తరుగు - స్పూను, ఉప్పు, నూనె - తగినంత.

**తయారుచేసే విధానం:** ముందుగా అటుకుల్ని నీళ్లలో కడిగి ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఇందులో పెరుగు, ఉప్పు వేసి కలిపి పదినిమిషాలు పక్కనపెట్టాలి. ఆ తరవాత మెత్తబడిన అటుకుల్ని ముద్దగా చేసుకోవాలి. ఇందులో ఉల్లి, మిర్చి, అల్లం పేస్టు, కొత్తిమీర, కరివే పాకు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో బియ్యం పిండిని కూడా వేసి బాగా కలిపి చిన్న చిన్న ముద్దలుగా చేసుకుని వడలా నూనె లో వేయిస్తే పోహా వడ తయారు. తక్కువ మంటమీదే ఈ వడలను వేయించాలి.

# యూపీఐ చెల్లింపులు ఉచితమే

## ఫోన్‌పే సీఈఓ సమీర్ నిగమ్

దేశవ్యాప్తంగా కోట్లాది మంది వినియోగిస్తున్న యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ చెల్లింపులపై వినియోగదారులకు ఎలాంటి రుసుము విధించబోమని ఫోన్‌పే సీఈఓ, సహ వ్యవస్థాపకుడు సమీర్ నిగమ్ స్పష్టం చేశారు. యూపీఐ లావాదేవీలపై ఛార్జీల వసూలుకు సంబంధించిన బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందడంతో, డిజిటల్ లావాదేవీలపై ఛార్జీలు వసూలు చేస్తారనే ఆందోళన వినియోగదారుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో సమీర్ నిగమ్ కీలక ప్రకటన చేశారుయూపీఐ లావాదేవీలపై భారతీయ వినియోగదారుల నుంచి ఎలాంటి రుసుమునూ వసూలు చేయబోమని సమీర్ నిగమ్ స్పష్టం చేశారు.




భారతీయ యూజర్లకు యూపీఐ సేవలు ఎప్పటికీ ఉచితంగానే ఉంటాయని, డిజిటల్

లావాదేవీలపై ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. యూపీఐ వ్యవస్థను సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండేలా ఉచితంగానే కొనసాగించడం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు (యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ విధించేందుకు చట్టపరమైన అవకాశం కల్పించే మార్పులపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది . అయితే రుసుము విధించే తుది విధానం ఇంకా ఖరారు కాలేదు. కొన్ని ప్రతిపాదనల్లో నిర్దిష్ట విలువకు మించిన లావాదేవీలు లేదా నిర్దిష్ట వార్షిక వ్యాపార పరిమాణం కలిగిన వ్యాపారులపై మాత్రమే రుసుము విధించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు నివేదికలు వెల్లడించాయి.

# ఎస్‌బీఐ భళా

ముంబై: ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ ఆర్థిక ఫలితాలు మార్కెట్ అంచనాలను మించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27)లో జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికానికి (క్యూ1) ఎస్‌బీఐ ఏకీకృత నికర లాభం వార్షిక ప్రాతిపదికన 13.73 శాతం వృద్ధితో రూ.24,113 కోట్లకు ఎగబాకింది. వడ్డీ ఆదాయం పుంజుకోవడంతో పాటు కేటాయింపులు తగ్గడం ఇందుకు దోహదపడింది. ఈ క్యూ1లో బ్యాంకు స్టాండ్‌ఎలోన్ లాభం రూ.21,121.22 కోట్లుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో ఇదే కాలానికి నమోదైన స్టాండ్‌ఎలోన్ ప్రాఫిట్ రూ.19,160.44 కోట్లతో పోలిస్తే 10.23 శాతం వృద్ధి కనబరిచింది. మరిన్ని ముఖ్యాంశాలు..ఈ జూన్‌తో ముగిసిన మూడు నెలల్లో ఎస్‌బీఐ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) వార్షిక ప్రాతిపదికన దాదాపు 15 శాతం వృద్ధితో రూ.46,992 కోట్లకు పెరిగింది. సమీక్షా కాలానికి బ్యాంకు స్థూల రుణాలు 18.63 శాతం పెరగడం ఇందుకు తోడ్పడింది. కాగా, ఈ క్యూ1లో బ్యాంక్ దేశీయ వ్యాపార నికర వడ్డీ మార్జిన్ (ఎన్ఐఎం) వార్షిక ప్రాతిపదికన పోలిస్తే స్వల్పంగా తగ్గి 3 శాతానికి పరిమితమైంది. కానీ, ఈ మార్చితో ముగిసిన త్రైమాసికంతో పోలిస్తే ఎన్ఐఎం 0.07 శాతం పెరిగింది.గడిచిన త్రైమాసికంలో బ్యాంక్ వడ్డీయేతర ఆదాయం మాత్రం 9 శాతం తగ్గి రూ.15,293 కోట్లకు జారుకుంది. ఫారెక్స్ లేదా డెరివేటివ్ ఆదాయం 70 శాతం మేర తగ్గడం ఇందుకు ప్రధాన కారణం.ఈ క్యూ1లో ఎస్‌బీఐ డిపాజిట్లు 9.73 శాతం వృద్ధి చెందాయి. మొత్తం డిపాజిట్లలో కరెంట్, సేవింగ్ అకౌంట్ల (కాసా) వాటా 0.12 శాతం తగ్గి 39.36 శాతానికి పరిమితమైంది.గడిచిన మూడు నెలల్లో రూ.7,046 కోట్ల రుణాలు మొండి బకాయిలుగా మారాయి. గత ఏడాదిలో ఇదే కాలానికి కొత్తగా మొండి బకాయి లుగా మారిన రూ.7,945 కోట్లతో పోలిస్తే గణనీయంగా తగ్గినప్పటికీ, ఈ మార్చి త్రైమాసికంలో నమోదైన రూ.5,521 కోట్లతో పోలిస్తే భారీగా పెరిగాయి.బ్యాంక్ ఆస్తుల నాణ్యత మరింత మెరుగుపడింది. గత ఏడాది జూన్ 30 నాటికి 1.83 శాతంగా నమోదైన బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు (గ్రాస్ ఎన్‌పీ ఏ).. ఈ జూన్ చివరికల్లా 1.47 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పీఏలు సైతం 0.38 శాతానికి జారుకున్నాయి. గడిచిన రెండు దశాబ్దాలకు పైగా కాలంలో బ్యాంక్‌కు ఇదే అత్యల్ప ఎన్‌పీఏ నిష్పత్తి అని ఎస్‌బీఐ వెల్లడించింది.ఈ క్యూ1లో బ్యాంక్ మొండి బకాయిల నష్టాన్ని పూడ్చుకునేందుకు రూ.3,359 కోట్లు కేటాయించింది. గత ఏడాది జూన్‌తో ముగిసిన క్వార్టర్‌లో జరిపిన రూ.4,934 కోట్ల కేటాయింపులతో పోలిస్తే చాలా తక్కువ ఇది. ఈ మార్చి త్రైమాసికం కేటాయింపులు రూ.3,140 కోట్లతో పోలిస్తే మాత్రం ఎక్కువే.ఈ జూన్ 30 నాటికి ఎస్‌బీఐ మూలధన సమృద్ధి నిష్పత్తి (క్యాపిటల్ అడెక్వసీ రేషియో) 15.67 శాతంగా నమోదైంది.నేపథ్యంలో బీఎస్ఈలో ఎస్‌బీఐ షేరు ధర శుక్రవారం 1.03 శాతం పెరిగి రూ.1,096.05 వద్ద ముగిసింది.




### 14-15 శాతం రుణ వృద్ధి లక్ష్యం

సీఎస్ శెట్టిఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు 14-15 శాతం రుణ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుందని ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి తెలిపారు. 10-11 శాతం డిపాజిట్ల పెరుగుదల ఈ రుణ వృద్ధి లక్ష్యాన్ని సాధించేందుకు అవసరమైన నిధుల సమీకరణకు తోడ్పడగలదన్నారు.

ఆర్‌బీఐ ఇటీవల ప్రవేశపెట్టిన ఫారిన్ కరెన్సీ నాన్ రెసిడెంట్ (బ్యాంక్) డిపాజిట్ విండో ద్వారా తమ బ్యాంక్ ఇప్పటికే 600 కోట్ల డాలర్ల డిపాజిట్లు సమీకరించిందని వెల్లడించారు. సెప్టెంబరు 30తో ముగియనున్న ఈ పథకం ద్వారా బ్యాంక్ మొత్తం డిపాజిట్ల సేకరణ 1,000 కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని శెట్టి అన్నారు.

పశ్చిమాసియా సంక్షోభం నేప థ్యంలో రూపాయి క్షీణతకు అడ్డుకట్ట వేయ డంతో పాటు ఫారెక్స్ నిల్వలను పెంచు కునే ందుకు అవసరమైన విదేశీ పెట్టుబ డులను ఆకరిషించేందుకు ఆర్‌బీఐ ఈ పథ కాన్ని ప్రారంభించింది.

# పోకో ఎం8 పవర్ ఫోన్ విడుదల మీడియం బడ్జెట్‌లో

## పవర్‌ఫుల్ బ్యాటరీ అమోలెడ్ డిస్‌ప్లే

చైనాకు చెందిన మొబైల్ తయారీ సంస్థ పోకో నుంచి తాజాగా మీడియ బడ్జెట్‌లో 5జీ స్మార్ట్‌ఫోన్ విడుదలైంది. పోకో ఎం8 పవర్ పేరుతో ఈ నెల 3న ఈ ఫోన్ విడుదలైంది. ఆగస్టు 7నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో సేల్‌కు అందుబాటులో ఉంది. పవర్‌ఫుల్ బ్యాటరీ, అమోలెడ్ డిస్‌ప్లే వంటి ఫీచర్లున్నాయి. బ్లాక్, గ్రీన్, బ్లేజ్ ఆరెంజ్ కలర్స్‌లో లభ్యం. కీలక ఫీచర్లివి.

6.9 అంగుళాల ఫుల్ హెచ్‌డీం అమోలెడ్ డిస్‌ప్లే, 120 హెర్జ్ రిఫ్రెష్‌రేట్, 1,800 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్, క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 4 జనరేషన్ 4




ప్రాసెసర్, యూఎఫ్ఎస్ 2.2, 8,000 ఎంఏహెచ్ సిలికాన్ కార్బన్ సెల్ బ్యాటరీ, 45 వాట్స్ వైర్డ్ ఛార్జింగ్, 22.5 వాట్స్ రివర్స్ ఛార్జింగ్, ఆండ్రాయిడ్ 16 ఓఎస్ బేస్డ్ హైపర్ ఓఎస్3

నాలుగేళ్లపాటు ఓఎస్ అప్‌డేట్స్, ఆరేళ్లపాటు సెక్యూరిటీ అప్‌డేట్స్, ప్లాస్టిక్ ఫ్రేమ్ బ్యాక్ కవర్, ఐపీ 65 రేటింగ్, 8.4 ఎంఎం థిక్‌నెస్, 225 గ్రామ్స్ బరువు, 50 ఎంపీ రేర్ కెమెరా, 8 ఎంపీ సెల్ఫీ కెమెరా, ఫుల్ హెచ్‌డీ వీడియో రికార్డింగ్, 6జీబీం128 జీబీ (ధర రూ.24,999), 8జీబీం128 జీబీ (ధర రూ.27,999). డిస్కౌంట్, ఎక్స్‌ఛేంజ్ ఆఫర్లు వర్తిస్తాయి.

# ప్రతి నెలా రూ. 15 వేల సిప్ చేస్తే 30 ఏళ్లలో

## ఎంతొస్తుందో తెలుసా భారీ సంపద లెక్కలివే

స్టాక్ మార్కెట్లకు ప్రత్యామ్నాయంగా మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మంచి పెట్టుబడి ఆప్షన్లుగా ఉంటాయన్న సంగతి తెలిసిందే. దీంట్లో కాంపౌండింగ్ ఇంట్రెస్ట్ బెనిఫిట్ కారణంగా దీర్ఘకాలంలో సంపద విపరీతంగా పెరుగుతుందని చెబుతుంటారు. నెలకు రూ. 15 వేల చొప్పున క్రమం తప్పకుండా సిప్ పెట్టుబడి చేస్తూ దీర్ఘకాలం కొనసాగిస్తే భారీ మొత్తంలో సంపదను కూడబెట్టే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా మీరు ఒక 30 ఏళ్ల




టార్గెట్‌గా పెట్టుకుంటే, ఇక్కడ సగటున 12 శాతం వార్షిక రాబడి ఆశిస్తే ఇక్కడ మీ పెట్టుబడి మొత్తం రూ. 54 లక్షలు అవుతుంది. అయితే దానికి తగ్గ ట్లుగా ఊహి ంచని స్థాయిలో రాబడి కూడా వస్తుంది. ఏకం గా రూ. 5.29 కోట్లు సమకూరే అవకా శం ఉం టుంది. ఈ లెక్క అంచనా మాత్ర మేనని తెలుసుకోవాలి. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల్లో రాబడులు మార్కెట్ పరిస్థి తులపై ఆధారపడి ఉంటాయని తెలుసుకో వాలి.ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన అంశం కాంపౌండింగ్. పెట్టుబడు లపై వచ్చే రాబడులు మళ్లీ పెట్టుబడిలోనూ కొనసాగుతూ వాటిపై కూడా వచ్చే రాబడి విధానాన్నే కాంపౌండింగ్ అంటారు. పెట్టుబ డి కాలం పెరిగే కొద్దీ దీని ప్రభావం గణనీ యంగా పెరుగుతుంది.

### మొదట్లో నెమ్మదిగా తర్వాత వేగంగా

సిప్‌లో పెట్టుబడి ప్రారంభించిన ప్రారంభ సంవత్సరాల్లో కార్పస్ అంత పెద్దగా అనిపించకపోవచ్చు.వడ్డీవస్తుంటుంది.

# డబ్బు సంపాదిస్తేనే చాలదు ఈ 10 ఫైనాన్స్

## రూల్స్ పాటిస్తే జీవితాంతం ఢోకా ఉండదు




ప్రస్తుత రోజుల్లో ఖర్చులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లలో మార్పులు, ఉద్యోగం లేదా వ్యాపారంలో అనిశ్చితి వంటి అంశాలు వ్యక్తిగతంగా ఆర్థిక పరంగా ఇబ్బందుల్ని సృష్టిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అధిక రాబడి ఇచ్చే పెట్టుబడిని వెతకడం మాత్రమే సంపద సృష్టికి చాలదు. డబ్బును సరిగ్గా నిర్వహించడం కూడా తెలిసుండాలి. మీరు సంపాదించిన ఆదాయాన్ని రక్షించుకోవడానికి ఇంకా క్రమం తప్పకుండా పెట్టుబడులు పెట్టడం, అధిక వడ్డీ రుణాలకు దూరంగా ఉండటం, బీమా తీసుకోవడం, అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోవడం వంటి ప్రాథమిక ఆర్థిక అలవాట్లే దీర్ఘకాలంలో ఆర్థిక భద్రతకు పునాది వేస్తాయి. ఈ నేపథ్యంలోనే ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన పర్సనల్ ఫైనాన్స్ రూల్స్ గురించి చూద్దాం.ఎమర్జెన్సీ ఫండ్- పెట్టుబడులు ప్రారంభిం చడం కంటే ముందుగానే అత్యవసర పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండేలా ప్రత్యేకంగా నిధిని ఏర్పాటు చేసుకోవాలి. సాధారణంగా కనీసం 6 నుంచి 12 నెలల వరకు అవసరమైన ఖర్చులకు సరిపడినంత మొత్తాన్ని ఫండ్‌గా ఏర్పాటు చేసుకోవాలి. ఉద్యోగం కోల్పోవడం, అత్యవసర వైద్య ఖర్చులు ఇలా పలు పరిస్థితుల్లో ఇది ఉపయోగపడుతుంది. అప్పులు, క్రెడిట్ కార్డులపై ఆధారపడాల్సిన అవసరాన్ని తగ్గిస్తుంది.టర్మ్ ఇన్సూరెన్స్- కుటుంబంపై ఆర్థిక బాధ్యతలు ఉన్న వారు అంటే సంపాదించేవారు తగిన మొత్తంలో టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా పెళ్లి తర్వాత, కుటుంబ సభ్యులు మీ ఆదాయంపై ఆధారపడుతున్నప్పుడు జీవిత బీమా ప్రాధాన్యం తెలుస్తుంది. అనుకోని పరిస్థితుల్లో మీ తదనంతరం వారికి ఆర్థికంగా ఇబ్బంది లేకుండా ఉంటుంది.హెల్త్ ఇన్సూరెన్స్- వైద్య ఖర్చులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో హెల్త్ ఇన్సూరెన్స్ లేకపోతే ఒక్క పెద్ద ఆస్పత్రి ఖర్చే మీ మొత్తం పొదుపును ఖాళీ చేసే ప్రమాదం ఉంది. అందుకే వ్యక్తిగత అవసరాలకు సరిపోయే హెల్త్ ఇన్సూరెన్స్ వీలైనంత త్వరగా తీసుకోవాలి.సిప్ పెట్టుబడులు- పెట్టుబడుల్ని ఆలస్యంగా చేయకుండా వీలైనంత త్వరగా ప్రారంభించాలి. మ్యూచువల్ ఫండ్లలో మంచి ఫండ్లలో సిప్ పెట్టుబడి ద్వారా దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో సంపద సమకూరుతుంది. కాంపౌండింగ్ ఇక్కడ సంపద సృష్టిలో కీలకంగా వ్యవహరిస్తుంది.స్టెప్ అప్ సిప్- మీకు ఏటా జీతం పెరుగుతున్న కొద్దీ సిప్ పెట్టుబడుల్ని పెంచాలి. ఇక్కడ మీ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా కనీసం 5-10 శాతం వరకు పెంచుతూ పోయినా సంపద మరింత పెరుగుతుంది.అధిక వడ్డీ రుణాలకు దూరంగా ఉండాలి- క్రెడిట్ కార్డు బకాయిలు, అధిక వడ్డీ ఉండే వ్యక్తిగత రుణాలకు దూరంగా ఉండటం నేర్చుకోవాలి. ఇది సంపద సృష్టికి తీవ్ర అడ్డంకిగా మారొచ్చు. అవసరం లేని అప్పులు చేయకుండా జాగ్రత్తపడాలి.

పెట్టుబడులన్నీ ఒకే చోట కాదు- మొత్తం డబ్బును ఒకే పెట్టుబడి సాధనంలో పెట్టడం వల్ల రిస్క్ ఉంటుంది. అందుకే ఇక్కడ ఈక్విటీ, డెట్, గోల్డ్ వంటి పలు అసెట్లలో విభజించుకోవాలి.పన్ను ప్రణాళిక- పన్ను ఆదా కోసం ఆర్థిక సంవత్సరం చివర్లో హడావుడిగా పెట్టుబడులు పెట్టడం కాకుండా ఏడాది ప్రారంభం నుంచి ప్లాన్ చేసుకోవడం మంచిది.ఆర్థిక లక్ష్యాల సమీక్ష- జీతం, కుటుంబ పరిస్థితులు, పిల్లల విద్య, ఇల్లు కొనుగోలు, రిటైర్మెంట్, వివాహం ఇలా అన్ని లక్ష్యాలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. ఇందుకోసం ఏడాదికి ఒకసారి అయినా పొదుపు, పెట్టుబడులు, బీమా వంటి వాటిని సమీక్షించుకోవాలి.నామినీ, ఆస్తుల వివరాలు- బ్యాంక్ ఖాతాలు, పెట్టుబడులు, బీమా పాలసీలు, మ్యూచువల్ ఫండ్లు వంటి ఆస్తులకు నామినీ వివరాల్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలి. ముఖ్యమైన ఆర్థిక పత్రాలు, పెట్టుబడి వివరాలు, బీమా పాలసీలు వంటివి సక్రమంగా ఉంటే భవిష్యత్తులో మీ కుటుంబ సభ్యులకు మవుతుంది.

### పన్ను మినహాయింపుల కోసం అలా చేస్తున్నారా అస్సలు తప్పించుకోలేరు

# కొత్త సాంకేతికతతో ఐటీ శాఖ నిఘా




మన దేశంలో నిర్దిష్ట ఆదాయపు పన్ను వ్యవస్థ అమల్లో ఉంది. ఇక్కడ నిర్దిష్ట ఆదాయ పరిమితి దాటితే ఆదాయపు పన్ను చట్టంలోని పన్ను శ్లాబుల ఆధారంగా టాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ కొందరు పన్ను బాధ్యత నుంచి తప్పించుకునేందుకు, తప్పుడు పన్ను మినహాయింపులు పొందేందుకు బోగస్ క్లెయిమ్స్ చేస్తుంటారు. ఇలా తప్పుడు టాక్స్ డిడక్షన్స్, నకిలీ టాక్స్ క్లెయిమ్స్‌పై ఐటీ శాఖ ఒకప్పటిలా కాకుండా ఇప్పుడు నిఘాను మరింత కట్టుదిట్టం చేసింది. అత్యాధునిక సాంకేతికత, ఏఐ వ్యవస్థలు, డేటా అనలిటిక్స్, ఇ- వెరిఫికేషన్, వివిధ ప్రభుత్వ డేటాబేస్‌ల సహాయంతో పన్ను ఎగవేతకు (టాక్స్ ఎవేషన్) పాల్పడుతున్న వారిని గుర్తిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. లోక్‌సభలో అడిగిన ప్రశ్నలకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.ఆర్థిక శాఖ వివరాల ప్రకారం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (జదీఋ) ప్రస్తుతం అత్యాధునిక డేటా అనలిటిక్స్ వ్యవస్థను ఉపయోగిస్తోంది. ఈ వ్యవస్థ ద్వారా స్టేట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్స్ టీడీఎస్, టీసీఎస్ వివరాలు, జీఎస్టీ డేటా, హై వాల్యూ బ్యాంక్ ట్రాన్సాక్షన్స్, ఆస్తుల రిజిస్ట్రేషన్ వివరాలు వంటి సమాచారాన్ని ఒకే చోట విశ్లేషించడం సాధ్యమవుతుంది. ఈ వివరాల్ని పన్ను చెల్లింపుదారులు దాఖలు చేసిన ఐటీ రిటర్న్స్‌తో పోల్చి పన్ను శాఖ కేవలం ఆదాయాన్ని మాత్రమే కాకుండా, ఎవరైనా ఎక్కువ టాక్స్ మినహాయింపుల్ని క్లెయిమ్ చేశారా తప్పుడు సమాచారం ఇచ్చారా ఎక్కువ డిడక్షన్స్ చూయించారా అనే అంశాల్ని పరిశీలిస్తోంది. దీని కోసం ప్రత్యేక రిస్క్ ఆధారిత విధానాల్ని అమలు చేస్తోంది. పన్ను చెల్లింపుదారులు స్వచ్ఛందంగా తమ తప్పుల్ని సరిదిద్దుకునేందుకు 'ఞాఖూనాూవీ పేరిట ప్రత్యేక ప్రచారాన్ని కూడా సీబీడీటీ నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో డేటా అనలిటిక్స్, డిజిటల్ కమ్యూనికేషన్స్ ఉపయోగించి పన్ను చెల్లింపుదారులకు ముందుగానే హెచ్చరికలు పంపుతోంది. దీంతో వారు సవరించిన లేదా అప్డేటెడ్ ఐటీ రిటర్న్ దాఖలు చేసే అవకాశం కల్పిస్తోంది.ఇంకా ఈ ప్రచారం మంచి ఫలితాల్ని ఇచ్చినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో కలిపి 1.25 కోట్లకుపైగా సవరించిన లేదా అప్డేటెడ్ ఐటీ రిటర్న్స్ ఫైల్ అయ్యాయి. దీని ద్వారా ప్రభుత్వం రూ. 9493.66 కోట్ల మేర అదనపు పన్ను వసూలు చేసింది. ఇదే సమయంలో పన్ను ఎగవేతకు సహకరిస్తున్న వ్యక్తులు, సంస్థలపై కూడా ఐటీ శాఖ దృష్టి సారించింది. ముఖ్యంగా తప్పుడు టాక్స్ క్లెయిమ్స్‌ను ప్రోత్సహించే టాక్స్ రిటర్న్స్ ప్రిపేరర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, మధ్యవర్తులు వంటి వారి పాత్రను గుర్తించి విచారణ చేపడుతోంది. దీంతో పన్ను ఎగవేతకు సంబంధించిన సమాచారాన్ని వేగంగా సేకరించి, మోసాల్ని గుర్తించే ప్రక్రియ మరింత మెరుగైంది.

TGTEL/25/A4111
మంచితనం దినపత్రిక
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY
ఆదివారం, ఆగస్టు 09 2026



SPORTS BUSINESS

# హెడ్‌కోచ్‌గా వైదొలిగిన ఇంగ్లండ్ వెటరన్ కారణమిదే

: ఇంగ్లండ్ వెటరన్ ఆండ్రూ ఫ్లింటాఫ్‌కోచింగ్ బాధ్యతల నుంచి వైదొలిగాడు. తమ దేశానికి చెందిన జూనియర్ టీమ్ ఇంగ్లండ్ లయన్స్‌కు కోచింగ్ ఇస్తున్న ఈ మాజీ ఆల్‌రౌండర్ తన పదవికి రాజీనామా చేశాడు. రెండేళ్లుగా ఆ జట్టును తీర్చిదిద్దిన ఫ్లింటాఫ్ ఆగస్టు 8, శనివారంతో తన సేవలకు స్వస్తి పలికాడు. ఇకపై ఫ్రాంచైజీ క్రికెట్‌లో కోచ్‌గా కొనసాగన ున్నాడీ దిగ్గజం.మాజీ ఆల్‌రౌండర్ ఆండ్రూ ఫ్లింటాఫ్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. స్వదేశంలోని ఇంగ్లండ్ లయన్స్ జట్టుకు ప్రధాన కోచ్ పదవికి గుడ్ బై చెప్పేసిన అతడు ఫ్రాంచైజీ క్రికెట్‌పై దృష్టి సారించ నున్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై జరిగే బిగ్‌బాష్ లీగ్‌లోని జట్లలో ఒకటైన సిడ్నీ థండర్స్ హెడ్‌కోచ్‌గా నియ మితులయ్యాడు.'లయన్స్ కోచ్‌గా వైదొ లగాలని దురదృష్ట వశాత్తూ నిర్ణ



యం తీసుకున్నా. దేశంలోని యువ క్రికెట ర్లతో సమయం గడపడం, వారికి శిక్షణ ఇచ్చే అవకాశాన్ని నేను ఎంతో ఆస్వాదించాను. వారిని మరింత ఉన్నత స్థాయిలో చూడా లనుకున్నా. తదుపరి సిడ్నీ థండర్స్‌కు ప్రధాన కోచ్‌గా సేవలందించేందుకు నేను ఇక వేచి ఉండలేకపోతున్నా' అని ఫ్లింటాఫ్ పేర్కొన్నాడని ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. లయన్స్ హెడ్‌కోచ్‌గా 2004 సెప్టెంబర్‌లో ఫ్లింటాఫ్ బాధ్యతలు చేపట్టా డు.ప్రపంచ క్రికెట్‌లో దిగ్గజ ఆల్‌రౌండర్లలో ఒకడైన ఫ్లింటాఫ్.. 79 టెస్టుల్లో 3,845 రన్స్ కొట్టాడు.

141 వన్డేల్లో 3,394 పరుగులు.. ఏడు టీ20ల్లో 76 రన్స్ సాధించాడు. 2009లో యాషెస్ సిరీస్ అన ంతరం టెస్టులకు వీడ్కో లు పలికిన ఫ్లింటాఫ్ 2010 సెప్టెం బర్‌లోనే వన్డేలు, టీ20లకు అల్విదా చెప్పే శాడు. ప్రస్తుతం అతడి కుమారులు రాకీ ఫ్లింటాఫ్, కోరే ఫ్లింటాఫ్ జూనియర్ క్రికెట్‌లో రాణి స్తున్నారు.

# మెస్సీ ఇంట విషాదం

## తండ్రిని కోల్పోయిన ఫుట్‌బాల్ దిగ్గజం



ఫుట్‌బాల్ మాంత్రికుడు లియోనల్ మెస్సీ ఇంట విషాద నెలకొంది. మెస్సీ తండ్రి జార్జ్ మెస్సీ కన్నుమూశాడు. కొంతకాలంగా అనా రోగ్యంతో బాధ పడుతున్న ఆయన 68 ఏళ్ల వయసులో మరణించాడు. తమ సొంత ప్రదే శమైన రొసారియోలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జార్జ్ శుక్రవారం మరణించాడని మెస్సీకి చెందిన క్లబ్ వెల్లడించింది.

సాకర్ ప్రపంచంలో తన కొడుకును రారా జులా చూసి ఎంతో గర్వపడిన జార్జ్ మెస్సీ అనారోగ్యంతో కన్నుమూశాడు. ఫిఫా వరల్డ్ కప్ 2026 సమయంలోనే ఆయన ఆస్పత్రి పాలయ్యారు. కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న ఆయన.. ఆగస్టు 7వ తేదీ, శుక్రవారం చనిపోయాడు. ఈ విషయాన్ని మెస్సీకి సంబంధించిన బాయ్‌హుడ్ క్లబ్ న్యూవెల్స్ ఓల్డ్ బాయ్స్ అధికారికంగా వెల్ల డించింది.క్లబ్ అట్లిటికో బరువైన హృద యంతో జార్జ్ మెస్సీకి వీడ్కోలు పలుకుతోంది. రొసారియో పట్టణంలోని ఓ ఆస్పత్రిలో జార్జ్ మరణించాడు. ఆయనకు 68 ఏళ్లు. వ్యాపా రవేత్త అయిన జార్జ్ కుమారుడు మెస్సీని గొప్ప ఫుట్‌బాలర్‌గా తీర్చిదిద్దాడు' అని న్యూవెల్స్ ఓల్డ్ బాయ్స్ పేర్కొంది.

# క్రికెటర్ల గాయాలపై బీసీసీఐ గరంగరం

## బెంగళూరులో రేపు అత్యవసర సమీక్ష

ఇటీవల భారత క్రికెటర్లు తరచూ గాయాల బారిన పడడం.. సిరీస్ మధ్యలోనే స్క్వాడ్ నుంచి వైదొలగడం చూస్తున్నాం. ప్రధాన పేస ర్ జస్ప్రీత్ బుమ్రా, సాయి సుదర్శన్‌లు చివం కు శ్రీలంక పర్యటన మొత్తానికి దూం మవ్వడం పట్ల బీసీసీఐఆగ్రహం వ్యక్తం చేస్తోం ది. అసలు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఏం జరుగుతోంది ఆటగాళ్లు ఎందుకు త్వరగా కోలుకోవడం లేదు అనే అంశంపై అత్యవసర సమీక్షకు సిద్ధమవుతోంది బీసీసీఐ.

విదేశీ పర్యటనల్లో భారత ఆటగాళ్లు ఈమధ్య తరచూ గాయపడుతున్నారు. ఫలితంగా.. కొత్త కాంబినేషన్లు ప్రయత్నించడం, అవి బెడి సికొట్టి జట్టు విజయావకాశాల్ని దెబ్బతీయడం మామూలైపోయింది. పునరావాసంలో ఉండి.. ఫిట్‌గా తిరిగి వస్తారనుకుంటే.. బరువెక్కి కొం దరు, గాయాలు నయమవ్వక కొందరు కీలక సిరీస్‌లకు దూరమవుతున్నారు.

శ్రీలంక పర్యటనకు బుమ్రాతో పాటు సాయి సుదర్శన్ అందుబాటులో లేకపోవడంపై ఆగ్ర హించిన భారత క్రికెట్ నియంత్రణ మండలి



అత్యవసర సమీక్ష చేయనుంది. దాంతో, బీసీ సీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా హుటా హుటిన శనివారమే బెంగళూరుకు బయల్దేరా డు. అక్కడ సీఓఈ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్‌తో ఆదివారం అతడు రిహాబిలిటేషన్ తీరుతెన్ను లు పరిశీలించి.. అసలేం జరుగుతుందో తెలు సుకోనున్నాడు.

**గాయపడింది వీరే..**

జాతీయ సీనయర్ జట్టుతో పాటు జూనియర్ స్థాయిలో ఆడే క్రికెటర్లు ఎవరైనా గాయప డితే.. వారిని బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు పంపుతుంది బీసీసీఐ. అక్కడ వైద్యబృందం, ఫిట్‌నెస్ నిపు ణుల పర్యవే క్షణలో వీరు మెరుగవుతారు. అయితే.. ఇట ీవల కాలంలో పరిస్థితి మాత్రం ఆందోళన కలిగిస్తోంది. ఎందుకంటే ఇప్పటికే ఆరుగురికి పైగా సీనియర్ ఆటగాళ్లు సీఈఓలో కోలు కుంటున్నారు.హార్దిక్ పాండ్యా(క్వాడ్రిసెప్స్ గాయం), బుమ్రా (మోకాలి వాపు), సాయి సుదర్శన్(కుడి బొటన వేలికి గాయం), హర్షిత్ రాణా( తొడక ండరాల గాయం), నితీశ్ రెడ్డి(తొడ కండరాల గాయం), వాషింగ్టన్ సుందర్(క్వాడ్రిసెప్స్ గాయం), రంజీ ట్రోఫీ సమయంలో ఆకాశ్ దీప్(వెన్ను కింది భాగంలో ఎముకలు విరగడం).. ఇలా గాయాల చిట్టా పెద్దదే. అందుకని.. సీఓఈలో ఆటగాళ్లపై ఎలాంటి శ్రద్ధ పెడుతున్నారు ఎలాంటి శిక్షణ ఇస్తు న్నారు అనే విషయాల గురించి లక్ష్మణ్‌తో ఆగ స్టు 9, ఆదివారం బీసీసీఐ సెక్రటరీ సైకియా సుదీర్ఘంగా చర్చించనున్నాడు.

# వరల్డ్‌కప్ స్టార్‌కు గాయం

## ఆసియా కప్ ఆడేనా



వరల్డ్‌కప్ స్టార్‌కు గాయం.. ఆసియా కప్ దభారత క్రికెట్‌ను గాయాలు . పురుషుల జట్టులోని కీలక ఆటగాళ్లు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఉండగా.. మహిళా క్రికెటర్ జెమీమా రోడ్రిగ్స్ సైతం అనూహ్యంగా గాయ పడింది. ఇంగ్లండ్‌లో 'ది హండ్రెడ్ లీగ్' ఆడు తున్న జెమీమా తొడ కండరాల గాయంతో టోర్నీ నుంచి వైదొలిగింది. దాంతో.. ఆగస్టు నెలాఖరులోనే జరుగనున్న ఆసియా కప్‌లో ఈ వరల్డ్‌కప్ స్టార్ ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి.మహిళల ఆసియా కప్ సమీపిస్తున్న వేళ భారత జట్టుకు బిగ్ షాక్. స్వదేశంలో ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో మెరిసిన జెమీమా రోడ్రిగ్స్ తీవ్రంగా గాయ పడింది. ది హండ్రెడ్ లీగ్‌లో సథర్న్ బ్రేవ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న భారత క్రికె టర్ తొడ కండరాల గాయంతో టోర్నీ నుంచి నిష్క్రమించింది.అయితే.. త్వరలోనే యూఏఈ వేదికగా ఆసియా కప్ షురూ కానుంది. ఆలో పు జెమీమా కోలుకుంటుందా లేదా?అని బీసీ సీఐ ఆందోళన చెందుతోంది. ఆసియా క్రికెట్ మండలి ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఆగ స్టు 28 నుంచి ఆసియా కప్ మొదలవ్వ నుంది. అందరూ ఆసక్తి కనబరిచే భారత్, పాకిస్థాన్ మ్యాచ్ సెప్టెంబర్ 5న జరుగనుంది.మిడిలార్డర్‌లో ఇన్నింగ్స్ నిర్మించే జెమీమాను సథర్న్ బ్రేవ్ జట్టు ఏకంగా రూ.76 లక్షలకు కొన్నది. అంచనాలకు తగ్గట్టే ది హండ్రెడ్ లీగ్‌లో నిలకడగా రాణించిన తను.. ఆరు మ్యాచుల్లో 143 పరుగులతో ఆకట్టుకుంది. రెండుసార్లు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న తను.. సథర్న్ బ్రేవ్ జట్లు పాయింట్ల పట్టికలో రెండో స్థాన ంలో కొనసాగడంలో కీలకమైంది. కానీ, నాకౌట్ దశకు ముందే గాయం కారణంగా జెమీమా ఈ సీజన్ మొత్తానికి దూరమైంది. ఆమె స్థానంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ చార్లీ నాట్‌ను తీసుకుంది ఫ్రాంచైజీ.ఆడేనా

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## జిల్లా అథ్లెటిక్స్‌అసోసియేషన్ చైర్మన్

**హనుమకొండచౌరస్తా :** క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రయత్నిస్తే సాధించ లేనిది ఉండదని ఆర్యవైశ్య సత్రం వరంగల్ జిల్లా అధ్యక్షుడు, జిల్లా అథ్లెటిక్స్‌అసోసియేషన్ చైర్మన్ గట్టు మహేష్‌బాబు అన్నారు. హను మకొండ జిల్లా అథ్లెటిక్స్‌అసోసియేషన్ ఆధ్వ ర్యంలో హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడి యంలో జరిగిన 5వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు శని వారం ముగిశాయి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గట్టు మహేష్‌బాబు, గట్టు అరవింద్ విజేతలకు పతకాలు అంద జేసి అభినందించారు. అనంతరం గట్టు మహేష



బాబు మాట్లాడుతూ జాతీయ, అంత ర్జాతీయ క్రీడాకారులకు ఓరుగల్లు ఖిల్లా పుట్టినిల్లు లాంటిదని, పోరాటాలగడ్డ ఓరుగల్లు నుంచి ఎందరో జాతీయ, అంతర్జాతీయస్థాయి అథ్లె ట్లు విశ్వవేదికలపై తమ ప్రతిభను ప్రదర్శించి పతకాలు సాధించారన్నారు.

క్రీడల్లో క్రమశిక్షణ, కఠోర సాధన చేసినప్పుడు అనుకున్న లక్ష్యంతో పాటు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సార ంగపాణి, టెక్నికల్ కమిటీ చైర్మన్ జగన్, సెలక్షన్ కమిటీ చైర్మన్ పగడాల వెంకటే శ్వర్‌రెడ్డి, కోచ్‌లు నాగరాజు, శ్రీమన్నా రాయణ, టెక్నికల్ అఫీషియల్స్ పాల్గొన్నారు.

# సుదర్శన్ ఔట్ మూడో స్థానంలో

## పడిక్కల్‌కు అవకాశం



భారత జట్టుకు మరో షాక్ తగిలింది. ఇప్ప టికే నితీశ్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా శ్రీలంక పర్యటకు దూరమవ్వగా.. ఈసారి యువ బ్యాటర్ సాయి సుదర్శన్‌సైతం సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. గాయంతో బాధపడుత ున్న సుదర్శన్ ఇంకా కోలుకోలేదు. దాంతో. లంక రెండు టెస్టులకు అతడు అందుబాటులో ఉండడని బీసీసీఐ వెల్లడించింది.ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-26లో ముం దంజ వేయాలను కుం టున్న భారత జట్టును గాయాలు వేధిస్తున్నా యి. స్టార్ పేసర్ బుమ్రా గాయం కారణంగా శ్రీలంక పర్యటన కు దూరమవ్వగా.. యువకె రటం సాయి సుదర్శన్ సైతం వైదొలిగాడు. కుడి కాలి బొటన వేలి గాయంతో అఫ్గని స్థాన్‌తో ఏకైక టెస్టు ఆడని ఈ తమిళ తంబీని అనుమా నపడుతూనే శ్రీలంక పర్యటనకు ఎంపిక చేశారు.బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్‌పై దృష్టి సారించిన ఈ లెఫ్ట్ హ్యాండర్ పూర్తి స్థాయిలో మెరుగు పడలేదు. దాంతో.. అతడు లంకతో రెండు టెస్టులకు అందుబాటులో ఉండడం లేదని శనివారం బీసీసీఐ పేర్కొంది. సుదర్శన్ స్క్వాడ్ నుంచి వైదొలగడంతో అతడి స్థానం కోసం సర్ఫరాజ్ ఖాన్, షేక్ రషీద్ పోటీ పడుతు న్నారు. అయితే మూడో స్థానంలో సుదర్శన్ బదులు దేవ్‌దత్ పడిక్కల్ తుది జట్టులో ఉండే అవకాశముంది. మూడు రోజు ల వామప్ మ్యాచ్‌లో శతకం బాదిన పడిక్క ల్‌ను గాలే టెస్టులో కొనసాగించడం దాదాపు ఖాయమైనట్టే.

# అభిమానులకు గుడ్‌న్యూస్ టికెట్ లేకుండానే

## టీమిండియా మ్యాచ్ చూసేయొచ్చు

క్రికెట్ అభిమానులకు శ్రీలంక క్రికెట్ తీపికబురు చెప్పింది. స్వదేశంలో భారత జట్టుతో జరుగనున్న రెండు టెస్టుల సిరీస్‌ను టికెట్ లేకున్నా స్టేడియానికి వెళ్లి ఉచితంగా వీక్షించే అవకాశం కల్పించింది. ఆగస్టు 15 నుంచి సిరీస్ మొదలుకానున్నందున యువత రానికి క్రికెట్‌పై ఇష్టాన్ని, టెస్టులపై ఆసక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో శ్రీలంక క్రికెట్ ఈ నిర్ణయం తీసుకుంది. టెస్టుకు ఆదరణ తగ్గుతున్న వేళ టికెట్ ఫ్రీ ఎంట్రీ నిర్ణయంతో స్టేడియం నిండుతుందని ఎస్ఎల్‌సీ భావి స్తోంది.టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-26లో కీలకమైన సిరీస్ ఆడుతున్నాయి భారత్, శ్రీలంక. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో వరుస గా ఐదు, ఆరు స్థానాల్లో నిలిచిన రెండు జట్లు విజయంతో ముందంజ వేయాలనే కసితో ఉన్నాయి. ఈ నేపథ్యంలో లంక పర్యటనకు వెళ్లింది టీమిండియా.



వరల్డ్ క్లాస్ బ్యాటర్లతో నిండిన భారత జట్టుతో మ్యాచ్‌ను చూసేందుకు అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఇంకేముంది శ్రీలంక క్రికెట్‌కు టికెట్ల అమ్మకాలతో భారీ ఆదాయం వస్తుం దనుకున్నారంతా. కానీ, లంక బోర్డు మాత్రం ఫ్యాన్స్ స్టేడియానికి రండి. ఉచితంగా మ్యాచ్ చూడండి అని ప్రకటించింది. క్రికెట్‌ను ఇష్టపడే వారిని తమ కుటుంబసభ్యులతో కలిసి స్టేడియానికి వచ్చి మ్యాచ్ వీక్షేందుకు వీలుగా ఈ ఫ్రీ ఆఫర్ ఇచ్చింది.

**ఈ గేట్ల గుండా..**

అంతేకాదు గాలే, కొలంబో స్టేడియంలో ఏ గేటు నుంచి టికెట్ లేని వారిని అనుమతి ంచనున్నారు అనేది కూడా స్పష్టం చేసింది. గేటు నంబర్ 3, 4, 5, 7 నుంచి ఉచితంగా మ్యాచ్ చూసేందుకు వచ్చిన వారిని సిబ్బంది లోపలికి పంపించనున్నారు. టీ20ల రాకతో టెస్టులు చూసేవారి సంఖ్య క్రమేపీ తగ్గుతున్న నేపథ్యంలో తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు శ్రీలంక క్రికెట్ వెల్లడించింది.మూడు రోజుల వామప్ మ్యాచ్ అనంతరం ఆగస్టు 15న గాలే స్టేడియంలో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత్, శ్రీలంక మధ్య తొలి మ్యాచ్ జరుగ నుంది. అనంతరం.. ఆగస్టు 23 నుంచి 27 వరకూ కొలంబోలో రెండో టెస్టు నిర్వ హించనున్నారు.

# నో లాంగర్ హ్యూమన్ షార్ట్ ఫిలిమ్ అందరి


## ఆదరణ పొందాలి మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్ లో డైరెక్టర్ లిఖిత్ తిరునగరి రూపొందించిన నో లాంగర్ హ్యూమన్ షార్ట్ ఫిలిమ్‌ను చూసి ,చిత్ర బృందాన్ని మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నో లాంగర్ హ్యూమన్ అందరి ఆదరణ పొందాలని, దర్శకుడు లిఖిత్ తిరునగరి మంచి సందేశాత్మక చిత్రాలను తీసి సినీ రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా షార్ట్ ఫిలిం బృందం జగదీష్ రెడ్డి ని మెమొంటో అందజేసి, శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# బోనాల ఎఫెక్ట్ కొరియన్ కనకరాజుకి

## కలిసి వచ్చిన లాంగ్ వీకెండ్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. ఇండో-కొరియన్ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా, మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది.

ఇదిలా ఉంటే హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం నెలకొన్న వాతావరణం, వరుస సెలవులు ఈ సినిమా కలెక్షన్లకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. తెలంగాణలో వైభవంగా జరిగే బోనాల పండుగ నేపథ్యంలో నగరంలో వరుసగా మూడు రోజులు (శనివారం, ఆదివారం మరియు సోమవారం బోనాల సెలవు) లాంగ్ వీకెండ్ వచ్చింది. దీంతో మూడు రోజులు సెలవు దినాలు కావడంతో.. థియేటర్లకు ఫ్యామిలీ ఆడియన్స్, యూత్ పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉంది. ఈ అదనపు సెలవు దినాల వల్ల 'కొరియన్ కనకరాజు' వసూళ్లు మరింత బలపడతాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొదటి రోజే ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఓపెనింగ్స్‌ను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తున్న ఈ చిత్రానికి, ఈ లాంగ్ వీకెండ్ అదనపు ఊపునివ్వడం ఖాయంగా కనిపిస్తోంది.

# నానిసుజీత్ బ్లడీ రోమియోలో హీరోయిన్‌గా లెనిన్ బ్యూటీ

## మరో క్రేజీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్



టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్'తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తయిన వెంటనే సెన్సేషనల్ డైరెక్టర్ సుజీత్‌తో కలిసి ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటించనున్నారు. ఇప్పటికే 'ఓజీ'తో తన మార్క్ చూపించిన సుజీత్ దర్శకత్వంలో నాని హీరోగా నటిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు 'బ్లడీ రోమియో' అనే విభిన్నమైన టైటిల్‌ను ఖరారు చేసినట్లు సమాచారం. గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో సాగే యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం అక్టోబర్ నుంచి షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. నిహారిక ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించనుంది.

ఇప్పటివరకు ఈ సినిమాలో నాని సరసన ఎవరు హీరోయిన్‌గా నటించనున్నారనే అంశంపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం యంగ్ అండ్ గ్లామరస్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేను ఈ ప్రాజెక్ట్ కోసం సంప్రదించినట్లు తెలుస్తోంది. దర్శకుడు సుజీత్, నిర్మాతలు ఇప్పటికే భాగ్యశ్రీతో చర్చలు జరిపినట్లు, కథతో పాటు తన పాత్ర నచ్చడంతో ఆమె కూడా ఈ సినిమాకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినట్లు ఫిలింనగర్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మోడలింగ్ రంగం నుంచి సినిమాల్లోకి వచ్చిన భాగ్యశ్రీ బోర్సే.. మాస్ మహారాజా రవితేజ సరసన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమయ్యారు. తొలి సినిమాతోనే తన స్క్రీన్ ప్రెజెన్స్, గ్లామర్‌తో పాటు నటనతోనూ ఆకట్టుకున్న ఆమెకు మంచి గుర్తింపు లభించింది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్డమ్', రామ్ పోతినేని 'ఆంధ్ర కింగ్ తాలుకా' వంటి చిత్రాల్లో నటించి తన పరిధిని పెంచుకున్నారు. ఇక అక్కినేని అఖిల్ హీరోగా తెరకెక్కిన 'లెనిన్' సినిమాతో భాగ్యశ్రీ బోర్సేకు మరింత క్రేజ్ వచ్చింది. ఈ సినిమాలో ఆమె నటనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడంతో పాటు, సినిమా విజయం ఆమెకు వరుస అవకాశాలు తెచ్చిపెడుతోంది. ఒకవైపు వరుస విజయాలతో నాని మంచి ఫామ్‌లో ఉండగా.. మరోవైపు 'ఓజీ'తో సుజీత్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ ఇద్దరి కలయికలో 'బ్లడీ రోమియో' తెరకెక్కనుండటంతో సినిమాపై ఇప్పటి నుంచే ఆసక్తి నెలకొంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారన్న వార్త నిజమైతే నాని--భాగ్యశ్రీ జోడీకి ఇదొక కొత్త కాంబినేషన్ కానుంది. గ్యాంగ్‌స్టర్ యాక్షన్, ఎమోషన్, స్టైలిష్ టేకింగ్‌తో సుజీత్ ఈ సినిమాను ఏ స్థాయిలో తెరకెక్కిస్తారో చూడాలి.

# ఫిల్మ్‌నగర్ డెక్కన్ కిచెన్ వివాదం వెంకటేష్

## సురేష్ బాబులకు హైకోర్టులో చుక్కెదురు



ఫిల్మ్‌నగర్‌లోని ప్రసిద్ధ డెక్కన్ కిచెన్ ప్రాపర్టీ వివాదంలో టాలీవుడ్ ప్రముఖులు వెంకటేష్, సురేష్ బాబు, రాణా, డి. అభిరామ్ మరియు వారి అకౌంటెంట్ గడ్డం విశ్వనాథమ్‌లకు హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నాంపల్లిలోని అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ వారు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ఎన్. తుకారాంజీ కొట్టేశారు. లీజు గడువులో ఉన్న తమ ప్రాపర్టీలోకి నిందితులు జీహెచ్ఎంసీ అధికారులతో కుమ్మక్కై అక్రమంగా ప్రవేశించారని, అక్కడ తాము నిర్మించిన నిర్మాణాలను బలవంతంగా కూల్చివేశారని, విలువైన చరాస్తులను తొలగించడంతో పాటు తమ కుటుంబాన్ని బెదిరించారని కోరె నందు కుమార్ అనే వ్యక్తి గతంలో కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదం పూర్తిగా లీజు హక్కులు, ఆక్రమణలు మరియు నిర్మాణాల కూల్చివేతకు సంబంధించిన సివిల్ వివాదమే తప్ప క్రిమినల్ కేసు కాదని, తమపై నమోదు చేసిన చార్జ్‌షీట్‌ను రద్దు చేయాలని కోరుతూ 2024లో నిందితులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ కేసుకు సంబంధించి చట్టబద్ధమైన అధికార పరిధిని ఉపయోగించి జోక్యం చేసుకునేందుకు ఎలాంటి బలమైన కారణాలు కనిపించలేదని తిరస్కరించింది

# మృణాల్ ఠాకూర్ యశస్వి జైస్వాల్ డేటింగ్ రూమర్స్‌పై

## క్లారిటీ ఘాటుగా స్పందించిన హీరోయిన్



బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి మృణాల్ ఠాకూర్ గురించి గత కొంతకాలంగా ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. టీమిండియా యువ క్రికెటర్ యశస్వి జైస్వాల్‌తో ఆమె డేటింగ్‌లో ఉందంటూ నెట్టింట జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా మృణాల్ ఠాకూర్ స్వయంగా స్పందించి క్లారిటీ ఇచ్చారు. తనపై వస్తున్న పుకార్లపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ ఘాటైన సమాధానం ఇచ్చారు. ఇటీవల ముంబైలోని బాంద్రా ప్రాంతంలోని ఓ కేఫ్ నుంచి మృణాల్ ఠాకూర్, యశస్వి జైస్వాల్ వేర్వేరు సమయాల్లో బయటకు వస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో వీరిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందంటూ నెటిజన్లు ఊహాగానాలు మొదలుపెట్టారు. ఇద్దరూ కలిసి కనిపించకపోయినా.. ఒకే ప్రాంతంలో కనిపించడం డేటింగ్ రూమర్స్‌కు కారణమైంది. ఈ వార్తలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ కావడంతో చివరకు మృణాల్ స్పందించాల్సి వచ్చింది. యశస్వి జైస్వాల్‌తో మృణాల్‌ను లింక్ చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో చేసిన ఓ పోస్టుపై ఆమె ఘాటుగా స్పందించారు. నిరాధారమైన వార్తలను ప్రచారం చేయడంపై అసహనం వ్యక్తం చేస్తూ.. అసలు తన పక్కన యశస్వి ఎక్కడ ఉన్నాడో చూపించాలని ప్రశ్నించారు. చదువుకున్న వారు కూడా ఇలాంటి ఆధారాలు లేని వార్తలను ఎలా నమ్ముతున్నారో అర్థం కావడం లేదని ఆమె వ్యాఖ్యానించారు. దేశంలో ఎన్నో ముఖ్యమైన విషయాలు జరుగుతున్నాయని, వాటిపై దృష్టి పెట్టకుండా ఇలాంటి చిల్లర వార్తలకు ప్రాధాన్యత ఇవ్వడం సరికాదని సూచించారు. మృణాల్ వ్యాఖ్యలతో యశస్వి జైస్వాల్‌తో తనకు ఎలాంటి డేటింగ్ సంబంధం లేదనే విషయాన్ని ఆమె స్పష్టం చేసినట్లయింది. మృణాల్ ఠాకూర్ పేరు డేటింగ్ రూమర్స్‌లో వినిపించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో తమిళ స్టార్ హీరో ధనుష్‌తో ఆమె ప్రేమలో ఉన్నారని, త్వరలోనే వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారంటూ కూడా సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అయితే ఆ వార్తలను కూడా మృణాల్ వర్గాలు ఖండించాయి. తాజాగా యశస్వి జైస్వాల్‌తోనూ ఇలాంటి వార్తలు రావడంతో.. తాను ఎక్కడ కనిపించినా, తన చుట్టూ ఉన్న వ్యక్తులను బట్టి సంబంధాలు అంటగట్టడం సరికాదని మృణాల్ పరోక్షంగా అసహనం వ్యక్తం చేశారు. మృణాల్ ఠాకూర్ తెలుగు ప్రేక్షకులకు 'సీతారామం' సినిమాతో మరింత దగ్గరయ్యారు. ఈ చిత్రంలో సీతామహాలక్ష్మి పాత్రలో ఆమె నటనకు విశేష ప్రశంసలు దక్కాయి. ఆ తర్వాత 'హాయ్ నాన్న', 'ది ఫ్యామిలీ స్టార్' వంటి చిత్రాల్లోనూ నటించారు. ప్రస్తుతం పలు భాషల్లో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నారు.

### సల్మాన్ ఖాన్ ఇంటి వద్ద విషాదం

### గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి



బాలీవుడ్ అగ్రకథానాయకుడు సల్మాన్ ఖాన్ నివాసమైన ముంబై బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సల్మాన్ ఖాన్ భద్రత కోసం అక్కడ విధుల్లో ఉన్న 41 ఏళ్ల ముంబై పోలీసు కానిస్టేబుల్ గణేష్ రైతే గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ముంబై పోలీసు విభాగంలోని ఎల్‌ఏ-4 యూనిట్‌కు చెందిన గణేష్ రైతే, శుక్రవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో గెలాక్సీ అపార్ట్‌మెంట్ వెలుపల పెట్రోలింగ్ విధుల్లో ఉన్నారు. ఆ సమయంలో ఆయన తీవ్రమైన అశాంతి, ఛాతిలో అసౌకర్యంగా ఉన్నట్లు తోటి సిబ్బందికి తెలిపారు. క్షణాల వ్యవధిలోనే ఆయన ఒక్కసారిగా రోడ్డుపై కుప్పకూలిపోయారు. అప్రమత్తమైన తోటి పోలీసులు వెంటనే ఆయన్ను సమీపంలోని భాభా ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆసుపత్రికి చేరుకునేసరికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతికి గల అసలు కారణాన్ని నిర్ధారించడానికి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

### ఆసుపత్రి పాలైన అవికా గోర్ 104 డిగ్రీల జ్వరంలోనూ


### షూటింగ్ చేసిన చిన్నారి పెళ్లికూతురు



టెలివిజన్ ప్రేక్షకులను ఎంతగానో అలరించిన 'బాలికా వధు' (చిన్నారి పెళ్లికూతురు) ఫేమ్ అవికా గోర్ ప్రస్తుతం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. గత కొన్ని రోజులుగా తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించగా డెంగ్యూ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆమె ముంబైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అవికా గోర్ భర్త మిలింద్ చంద్వానీ సోషల్ మీడియా వేదికగా ఆమె ఆరోగ్య పరిస్థితిని వెల్లడించారు. గత ఐదు రోజులుగా ఆమె ఏకంగా 104 డిగ్రీల జ్వరంతో బాధపడుతున్నప్పటికీ, షూటింగ్‌కు ఎలాంటి అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో తన వృత్తిపై ఉన్న అంకితభావాన్ని చాటుకున్నారు. నిర్మాతలకు నష్టం జరగకూడదనే ఆలోచనతో ఆమె తీవ్ర అనారోగ్యంలోనూ షూటింగ్‌లలో పాల్గొనడమే కాకుండా, ఒక యాడ్ షూట్ కోసం ఢిల్లీకి కూడా ప్రయాణించారు. అయితే నీరసం మరియు జ్వరం మరింత పెరగడంతో ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఆమె నటించిన సరికొత్త హిందీ మ్యూజిక్ ఆల్బమ్ 'బుఖార్' (జ్వరం) విడుదలైన రోజే ఆమె నిజంగానే జ్వరంతో ఆసుపత్రిపాలవడం గమనార్హం. ఆసుపత్రి మంచంపై నుంచే తన పాట విడుదలైన విషయాన్ని అభిమానులతో పంచుకున్న ఆమె, తన ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గుతోందని, డెంగ్యూ ప్రభావం చాలా తీవ్రంగా ఉందని పేర్కొంటూ విక్టరీ సింబల్ చూపించారు. బాలనటిగా కెరీర్ ప్రారంభించి దేశవ్యాప్తంగా అపారమైన గుర్తింపు తెచ్చుకున్న అవికా గోర్ త్వరగా కోలుకోవాలని ఆమె అభిమానులు, సినీ ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.

# రేపు మహేశ్ బాబు బర్త్‌డే

## వారణాసి నుంచి సర్ప్రైజ్ రాబోతుందా




దివారం సూపర్‌స్టార్ మహేశ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న పాన్ వరల్డ్ మూవీ 'వారణాసి' నుంచి అప్‌డేట్ వస్తుందా అని అటు మహేశ్ అభిమానులతో పాటు ఇటు టాలీవుడ్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ప్రమోషన్స్‌లో గోప్యత పాటించే జక్కన్న స్ట్రాటజీ ప్రకారం, ఈసారి టీజర్‌కు బదులుగా కేవలం కొత్త పోస్టర్లు లేదా స్పెషల్ స్టిల్స్ మాత్రమే వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అయితే దీనిపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది. ఆర్కియాలజిస్ట్ 'రుద్ర' పాత్రలో మహేశ్ బాబు నటిస్తున్న ఈ గ్లోబ్-ట్రాటింగ్ అడ్వెంచర్ థ్రిల్లర్ షూటింగ్ ఇప్పటికే 80 శాతం పూర్తయింది. ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

### వరుణ్ తేజ్ కొరియన్ కనకరాజుకు అదిరిపోయే ఓపెనింగ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ స్టార్ట్




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌కు గత కొంతకాలంగా సరైన విజయం దక్కలేదు. వరుస సినిమాలు ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోవడంతో ఆయన అభిమానులు కూడా మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కొరియన్ కనకరాజు' వరుణ్ తేజ్‌కు తాజా సమాచారం ప్రకారం 'కొరియన్ కనకరాజు' ప్రీమియర్స్, తొలి రోజు కలిపి రూ.10.2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కిన సినిమాకు ఇది మంచి ఓపెనింగ్‌గా చెప్పొచ్చు. అంతేకాదు.. వరుణ్ తేజ్ కెరీర్‌లో ఇదే బిగ్గెస్ట్ ఓపెనర్గా నిలిచినట్లు మేకర్స్ వెల్లడించారు. గతంలో వరుణ్ తేజ్‌కు అత్యధిక ఓపెనింగ్ అందించిన 'గద్దలకొండ గణేష్' సినిమాను 'కొరియన్ కనకరాజు' అధిగమించింది. దీంతో చాలా కాలం తర్వాత వరుణ్ తేజ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.

దేశీయ మార్కెట్‌తో పాటు ఓవర్సీస్‌లోనూ సినిమా మంచి ఆరంభాన్ని అందుకుంది. ముఖ్యంగా అమెరికాలో ఇప్పటివరకు 1.75 లక్షల డాలర్ల గ్రాస్ సాధించినట్లు సమాచారం. వర్గాలు అంచనా వేస్తున్నాయి.

Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060 TGTEL/25/A4111